4th ANNIVERSARY
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక

# సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు


జగన్ మూడేళ్లు పంటబీమా... వాటానే ఇవ్వలేదు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | బుధవారం 30 జూలై, 2025 | సంపుటి : 04 / సంచిక : 178/ పేజీలు : 8 / వెల : రూ.5/-

## మా రాష్ట్రం అవకాశాల గని..
# పెట్టుబడులు పెట్టండి
### సింగపూర్ దిగ్గజ సంస్థలకు సీఎం చంద్రబాబు పిలుపు



'కెప్పెల్'కు ఆహ్వానం.. అమరావతి అభివృద్ధిలో సింగపూర్‌కు చెందిన దిగ్గజ సంస్థ కెప్పెల్ కార్పొరేషన్ భాగస్వామి కావాలని సీఎం కోరారు. సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో సీఎం సమావేశమయ్యారు. పట్టణాభివృద్ధి, వాణిజ్య సముదాయాలు, మౌలిక వసతుల రంగాల్లో ఆ సంస్థకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉంది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు.

సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌తో.. అమరావతి.. రియల్, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (జీఐసీ)ను సీఎం కోరారు. ఆ సంస్థ ముఖ్య పెట్టుబడుల అధికారి బ్రాన్ యోతో సమావేశమయ్యారు. జీఐసీతో దీర్ఘకాలిక భాగస్వామ్యం, స్థిరమైన పెట్టుబడుల ప్రణాళికలపై చర్చించారు. విద్య, వైద్యం, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాల రంగాల్లో పెట్టుబడులకు అనువైన పరిస్థితులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆయా రంగాల్లో పెట్టుబడులకు ఏపీలో అపారమైన అవకాశాలు ఉన్నాయని స్పష్టం చేశారు.

- అమరావతి క్వాంటం వ్యాలీకి సింగపూర్ కంపెనీల పెట్టుబడులు..
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి
- ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడి
- ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరు
- డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశం
- త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుంది
- వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయి
- దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నాం
- 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముంది
- ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు
- పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉంది
- ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా
- పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడి : సీఎం చంద్రబాబు

2లో


**అమరావతి :** సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆత్మీయ కరచాలనం సింగపూర్‌లో మూడోరోజు పర్యటనలో సీఎం చంద్రబాబు మంగళవారం వివిధ పారిశ్రామిక దిగ్గజ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వారికి వివరించారు. సీఎం ప్రతిపాదనలకు పలు సంస్థలు సానుకూలంగా స్పందించాయి. సాంకేతిక సహకారంతో పాటు పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత తెలిపాయి.

**విద్యాసంస్థలకు 'ఏఐ సింగపూర్' సహకారం...**
రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించాలని ఏఐ సింగపూర్ సంస్థను సీఎం చంద్రబాబు కోరారు. ఆ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్









## ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు
# సహకారం అందించండి : సీఎం చంద్రబాబు

- ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి
- రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణ కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలి
- ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి
- టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు-కంకణవల్లి మధ్య చర్చ

..2వ పేజీలో

# విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్..!!
## మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు
### రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు

- ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలి
- సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది
- ఆరుగురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది..
- ఈ మంత్రుల బృందానికి మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు




**అమరావతి :** రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల బృందానికి మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు. సభ్యులుగా మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. వసతుల కల్పన, ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో మరో 9 వర్కింగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

**విశాఖలో గూగుల్ డేటాసెంటర్ పనులు ప్రారంభించాలి: మంత్రి లోకేశ్**
విశాఖలోని ప్రతిపాదిత డేటా సెంటర్ క్యాంపస్‌లో చిప్ డిజైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ గూగుల్ క్లౌడ్ డైరెక్టర్ డ్రూ బ్రెన్స్‌ను కోరారు. ఏపీతో ఇప్పటికే ఎంవోయూలు చేసుకున్న ప్రాజెక్టులతో పాటు తాజా ప్రతిపాదనపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని బ్రెన్స్ బదులిచ్చారు. గూగుల్ క్లౌడ్ డైరక్టర్ విశాఖలో డేటా సిటీకి అవసరమైన మౌలిక

..2వ పేజీలో

### ఏనుగుల సంచారంపై వాట్సప్ గ్రూపుల ద్వారా
# అప్రమత్తం చేయాలి

- పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి
- ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు
- గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలి
- అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలి
- ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా,
- అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలి
- ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష సమావేశం...

**అమరావతి:** చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగు గుంపుల సంచారంపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. సోమవారం అర్ధరాత్రి తిరుపతి శ్రీవారి మెట్టు మార్గంలో ఏనుగులు సంచరించిన విషయం తెలిసిందే. పంప్ హౌస్ వద్ద 11 ఏనుగులు సమీపంలోని పంట పొలాలను ధ్వంసం చేశాయి. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏనుగులు సంచరిస్తున్న ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు పవన్ కల్యాణ్ సూచించారు. గ్రామస్థులతో వాట్సప్ గ్రూపులు ఏర్పాటు చేసి ముందస్తు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అటవీ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల్లో నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు.



ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు.

సూర్య

బుధవారం 30 జూలై, 2025

# మా రాష్ట్రం అవకాశాల గని.. పెట్టుబడులు పెట్టండి

**(మొదటిపేజీ తరువాయి)** మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై చర్చించారు. ఏపీలోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు. 'మా విద్యార్థులకు ఏఐ, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాంలు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్‌టెక్, ఏఐ రంగంలో సహకరించాలి. రాష్ట్రాన్ని కృత్రిమ మేధ (ఏఐ) హబ్‌గా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది' అని చంద్రబాబు తెలిపారు. విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్ఐఏ ఇంజినీరింగ్ కంపెనీని సీఎం కోరారు. ఆ సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తో చంద్రబాబు సమావేశమయ్యారు. 'ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచించండి. కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో ప్రపంచస్థాయి సాంకేతికతతో విమానాల మెయింటెనెన్స్, రిపేరింగ్ అండ్ ఓవర్ హాలింగ్



(ఎంఆర్‌వో) కేంద్రం ఏర్పాటులో భాగస్వామి కావాలి. దీనికి విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలం' అని ప్రతిపాదించారు. తమ కంపెనీ ప్రతినిధుల బృందాన్ని త్వరలో ఏపీకి పంపేందుకు సంస్థ అంగీకరించింది.

**ఫుడ్ ప్రాసెసింగ్‌పై విల్మర్ ఆసక్తి**

ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడికి అవకాశాలపై విల్మర్ ఇంటర్నేషనల్ సీఎండీ క్వాక్‌కూన్ హోమగ్‌తో సీఎం చంద్రబాబు చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని సంస్థ ప్రతినిధులను కోరారు.

**సింగపూర్ దేశాధ్యక్షుడు షణ్ముగరత్నంతో చంద్రబాబు భేటీ**

సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నం, మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్‌లతో సీఎం చంద్రబాబు వేర్వేరుగా సమావేశమయ్యారు. నాలెడ్జ్ ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమీ కండక్టర్లు, అమరావతి అభివృద్ధి, పట్టణ ప్రణాళిక, పునరుత్పాదక ఇంధన రంగాల్లో ఏపీ-సింగపూర్ ప్రభుత్వాలు కలిసి పనిచేసే అంశంపై వారితో చర్చించారు.

## విశాఖలో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్..!!

**(మొదటిపేజీ తరువాయి)** సదుపాయాలన్నీ పూర్తి చేసినందున సాధ్యమైనంత త్వరగా గూగుల్ డేటా సెంటర్ పనులు ప్రారంభించేందుకు చర్యలు చేపట్టాలని మంత్రి కోరారు. చైనా/తైవాన్‌కు దూరంగా ఏపీలో తయారీని ప్రారంభించడానికి గూగుల్.. ఏపీ ద్వారా సర్వర్ సప్లయ్ చైన్‌ను కనెక్ట్ చేసే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. గూగుల్ క్లౌడ్, సర్వర్ సరఫరాదారు దాని మరమ్మత్తు, నిర్వహణ సేవలకు గ్లోబల్ హబ్‌గా ఏపీని ఉపయోగించుకోవచ్చని సూచించారు. బలమైన ఎయిర్ కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉన్నందున అటువంటి కార్యకలాపాలకు ఏపీ అనుకూలంగా ఉంటుందని వివరించారు. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన మూడో రోజు కొనసాగుతోంది.

### ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం

## అందించండి : సీఎం చంద్రబాబు

**ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలి**

**రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలి**

**ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి**

**టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు-కంకణవల్లి మధ్య చర్చ**

**అమరావతి :** ఏపీలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్




ఛైర్మన్ మోహన్ కంకణవల్లి కోరారు. సింగపూర్ పర్యటన మూడో రోజులో భాగంగా ఆయనతో సీఎం భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు-కంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

### జగన్ మూడేళ్లు పంటబీమా...

## వాటానే ఇవ్వలేదు

**కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్**

**ఢిల్లీ:** పంటల బీమాకు సంబంధించిన రైతుల వాటాను ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పి జగన్ ప్రభుత్వం మూడేళ్లు ఆ వాటా సొమ్మునే ఇవ్వలేదని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి



శివరాజ్‌సింగ్ చౌహాన్ ఆరోపించారు. దానివల్ల రైతులు ఇబ్బంది పడినట్లు పేర్కొన్నారు. మంగళవారం లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనపై రాజస్థాన్‌కు చెందిన సభ్యుడు హనుమాన్ బేనివాల్ అడిగిన ప్రశ్నకు బదులిస్తూ చౌహాన్.. జగన్ రైతులకు చేసిన అన్యాయాన్ని ఎండగట్టారు. 'పంటల బీమా యోజన ఇదివరకూ జాతీయ వ్యవసాయ బీమా పథకం (ఎన్ఏఐఎస్) పేరుతో నడిచేది. అది రైతుకు ప్రయోజనకరంగా ఉండేదికాదు. ప్రధానమంత్రిగా మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత బీమా కంపెనీ రైతు క్లెయిమ్‌ను 21 రోజుల్లోపు చెల్లించకపోతే రైతుకు 12% వడ్డీతో చెల్లించాల్సి ఉంటుందన్న షరతు విధించారు. చాలా ప్రభుత్వాలు బీమా కోసం రైతుల వాటా తామే ఇస్తామని చెప్పి ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇలాగే ఇబ్బందులు ఎదురయ్యాయి. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం తన వాటా ఇచ్చినా, ఇవ్వకపోయినా కేంద్రం తన వాటా జమచేసేలా మార్పులు చేశాం. రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను చెల్లించడంలో జాప్యం చేస్తే వారిపై 12% వడ్డీ విధించి ఆ మొత్తాన్ని రైతుల ఖాతాలో వేసే వ్యవస్థను మోదీ ప్రభుత్వం రూపొందించింది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాకర్షణ కోసం రైతుల బీమా ప్రీమియం వాటాను తామే చెల్లిస్తామని ప్రకటనలు చేశాయి. అయితే వాటా మొత్తాన్ని నిర్ధారిత సమయంలో చెల్లించ లేదు. ఏపీలో జగన్ ప్రభుత్వం మూడేళ్లు ఇవ్వనేలేదు. రైతులు నష్టపోయారు. ఇకపై ప్రభుత్వాలన్నీ నిర్దిష్ట గడువులోగా రైతుల వాటా బీమా మొత్తాన్ని చెల్లించాలి. అప్పుడే దాన్ని బీమాగా పరిగణనలోకి తీసుకుంటాం' అని కేంద్రమంత్రి స్పష్టంచేశారు. ఏపీలో ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన, ఆర్‌డబ్ల్యూబీసీఐఎస్ కింద 2020-21 నుంచి 2024-25 మధ్యకాలంలో రూ.3,138.80 కోట్ల క్లెయిమ్‌లు రాగా అందులో చెల్లింపులు జరిపినవేమీ లేవన్నారు. ఇంకా రూ.2,592.07 కోట్ల విలువైన క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. సబ్సిడీ, రైతుల ప్రీమియంలో రాష్ట్ర ప్రభుత్వం తన వాటా చెల్లించకపోవడమే ఇందుకు కారణమని శివరాజ్‌సింగ్ తెలిపారు.

**రైతులకు జగన్ చేసిన అన్యాయానికి శివరాజ్‌సింగ్ వ్యాఖ్యలే నిదర్శనం: తెదేపా ఎంపీలు**

ఫసల్‌బీమా యోజన అమలుపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ పార్లమెంటులో జగన్ మోసాన్ని బయటపెట్టడాన్ని బట్టి అప్పట్లో పరిస్థితులు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి పేర్కొన్నారు. ఆమె మంగళవారం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడితో కలిసి ఏపీభవన్‌లో విలేకర్లతో మాట్లాడారు. జగన్‌కు తాను అధికారంలో ఉన్నప్పుడు రైతులు గుర్తుకు రాలేదని.. ఇప్పుడు వారిపట్ల ప్రేమ ఒలకబొస్తూ యాత్రలు చేస్తున్నారని మండిపడ్డారు. పులివెందుల నియోజకవర్గంలో నిర్మించిన సర్వారాయ రిజర్వాయర్ నుంచి కనీసం ఒక్క రైతు పొలానికి కూడా నీరు అందించకుండా కేవలం భారతీ సిమెంట్‌కు, జగన్ మేనమామ చీనీతోటలకు అందించడం కోసమే దాన్ని పరిమితం చేశారని ఆరోపించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ జగన్ రైతులకు చేసిన నష్టాన్ని సాక్షాత్తూ కేంద్ర వ్యవసాయ మంత్రే పార్లమెంటు సాక్షిగా చెప్పారన్నారు. అప్పట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై సింగపూర్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనలోనూ అక్కడి మంత్రులు బహిరంగంగా మాట్లాడుతున్నారని గుర్తుచేశారు.

# అమరావతి క్వాంటం వ్యాలీకి సింగపూర్ కంపెనీల పెట్టుబడులు..

**సింగపూర్‌లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు..**

**సింగపూర్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్‌లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్,



కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని సీఎం చంద్రబాబు సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా సీఎం చంద్రబాబు సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

### ఎక్కడైనా చేయండి దేవుడి మీద

## రాజకీయాలు వద్దు

**వాడపల్లి దేవస్థానం పై బురద రాజకీయాలు మానుకోండి**

**వాడపల్లిలో అవినీతి జరిగితే నిరూపించి అడగండి**

**కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధి చేసింది బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురంలో వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అసత్య ప్రచారం**

**మీడియా సమావేశంలో కరటూరి,గబ్బర్ సింగ్**

**ఆత్రేయపురం జూలై 29 సూర్య న్యూస్ :** కొత్తపేట నియోజకవర్గం లో అసత్య ప్రచారాలను చేయడం వైయస్సార్ పార్టీ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మానుకోవాలని





ఆత్రేయపురం మండల తెలుగు దేశం పార్టీ మాజీ అధ్యక్షులు ముదునూరి వెంకట రాజు, వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరటూరి నరసింహారావు అన్నారు. మంగళవారం విలేక రుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ముదునూరి వెంక టరాజు గబ్బర్ సింగ్ మాట్లా డుతూ మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి ఆత్రేయపురం మం డలంలో పర్యటిస్తూ కూటమి ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిప డ్డారు. ముఖ్యంగా ఎంతోమంది ఆరాధ్య దైవం గా పిలుచుకునే ప్రముఖ పుణ్యక్షేత్రం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి దేవస్థానం పై దుశ్రప్రచారం చేయడం ఏమిటని ప్రశ్నించారు. వాడపల్లి దేవస్థానం విషయంలో ఏదైనా సందేహాలు ఉంటే నిర్భయంగా అడగొచ్చు అన్నారు.కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నియోజవర్గ అభివృద్ధి కొరకు ఎంత కష్టపడతారో ప్రజలందరికీ తెలిసిన గుర్తు చేశారు. అలాగే దేవస్థానం విషయంలో భక్తులకు ఇబ్బంది లేకుండా అనేక అభివృద్ధి పనులు చేయిస్తున్నారని, 2014లో గెలుపొందిన తెలుగుదేశం ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి తప్ప వాడపల్లి దేవస్థానంలో వైయస్సార్ ప్రభుత్వంలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. వాడపల్లి దేవస్థానం చుట్టూ వేసిన రోడ్డు అభివృద్ధి నుండి లొల్ల వంతెన వరకు వాడపల్లి దేవస్థానం అభివృద్ధి చేసింది తెలుగుదేశం ప్రభుత్వం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరటూరు నరసింహారావు మాట్లాడుతూ, వైయస్సార్ పార్టీ నాయకులు కూటమి పార్టీ ఘన విజయం చూసి జీర్ణించుకోలేక కూటమి ప్రభుత్వంపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సోమవారం ఆత్రేయపురం మండలంలో వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పర్యటించి, కూటమి ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేయడం జరిగిందని, ఆరోపణ చేసేటప్పుడు ఆరోపణ ఏమిటోనని నిర్ధారణ చేసుకొని ఆలోచించుకుని మాట్లాడాలన్నారు. చిర్ల జగ్గిరెడ్డికి 30 సంవత్సరాల రాజకీయం అనుభవం ఉందని ఏది వాస్తవమో ఏది అవాస్తవమో గ్రహించి మాట్లాడాలన్నారు. వైయస్సార్ ప్రభుత్వంలో చీప్ లిక్కర్ ప్రవేశపెట్టింది. మీ ప్రభుత్వమని, వైన్ షాపులన్నీ మీ చేతిలో ఎక్కడకక్కడ ఉంచుకుని ఇష్టానుసారంగా, కల్తీ మద్యాన్ని అమ్ముతూ, నో డిజిటల్ పేమెంట్ ఓన్లీ క్యాష్ అంటూ అడ్డగోలుగా దోచుకున్నది మీరు కదా అని ప్రశ్నించారు. ఈ క్యాష్ అంతా ఎక్కడికి తరలి వెళ్లిందో అందరికీ తెలుసు అన్నారు. ఇసుక మట్టి ప్రతి దాంట్లో అవినీతికి పాల్పడ్డారన్నారు. మీరు చేసిన విధ్వంసం అంత ఇంత కాదని చేసిన అవినీతి వాటాలో పట్టుకెళ్లకపోతే తాడేపల్లి ప్యాలెస్ లో వార్నింగ్ రావడం గుర్తు లేదా అని గుర్తు చేశారు. కొత్తపేట నియోజకవర్గం లో చిర్ల జగ్గిరెడ్డి అనే మీరు ఎంత దోచుకున్నారో గోపాలపురం ఘటన ఇసుకను సంబంధిత అధికారులు రైడ్ చేయడం ఒక నిదర్శనం అన్నారు. ఇలాంటి ఆరోపణలు చేస్తే చాలా వస్తాయని ఒక మాట మాట్లాడేటప్పుడు ఆలోచన విధానంతో మాట్లాడాలని హితువు పలికారు. కూటమి ప్రభుత్వం వచ్చి సంవత్సరం అయినా ఆ సంవత్సరంలోనే సూపర్ సిక్స్ పథకాలు నూటికి 90% అమలు చేసింది ఘనత కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. కొత్తపేట నియోజకవర్గంలో కూటమి నాయకులందరినీ కలుపుకుని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ముందుకు వెళు తున్నారన్నారు. సైపాన్ పనులు 30 సంవత్సరాల నుండి ఎవరు చేయలేని విధంగా రైతులకు ఈరోజు ఎమ్మెల్యే సత్యానందరావు చేశారని గుర్తు చేశారు. అలాగే మురుకు కాలవలు రైతులకు సమస్యగా మారిందని సత్యానంద రావు గ్రహించి, పలివెల మురుకు కాలువకి 14 లక్షల గ్రాండ్ పూడిక తీయడానికి శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. ముంపుకు గురవుతున్న పంటచేయులకు మోక్షం కల్పించి రైతులకు మరిత న్యాయం చేయడం జరుగుతుందన్నారు. ఆత్రేయపురం మండలంలో ఇళ్ల స్థలాల పూడిక పేరు చెప్పి ఎంత మోసం చేశారో మీ నాయకులు అందరికీ తెలుసు అన్నారు. వాడపల్లి దేవస్థానంలో దేవస్థానం చైర్మన్ గా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులను చేసామని కొన్ని అభివృద్ధి పనులు చేసామన్నారు. వాడపల్లి దేవస్థానాన్ని రాజకీయాల్లోకి తీసుకు రాలేదని ఎంతో పవిత్ర పుణ్యక్షేత్రమైన వాడపల్లి వెంకన్న ప్రతిష్టను ప్రజల మనోభావాలను తీసేలా మీరు అసత్య ప్రచారం చేయడం తప్పుడు సంస్కృతికి నిదర్శనం అని కరటూరి అన్నారు. తిరుపతి దేవస్థానం వైఎస్ఆర్ ప్రభుత్వం ఎంత అప్రతిష్ట చేసిందో ప్రజలందరికీ తెలుసు అన్నారు. మీరు చేస్తున్న బాబు సూరిటి మోసం గ్యారంటీ కార్యక్రమం ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. మీ నాయకుడు చేసిన అవినీతి కేసులు కాపాడుకోవడానికి గవర్నర్ చుట్టూ తిరుగుతూ, గ్యారంటీ లేని జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు వస్తే న్యాయ ప్రకారంగా ఎదుర్కోకుండా, మిథున్ రెడ్డిని అరెస్ట్ చేస్తే రాష్ట్రంలో గందరగోళం సృష్టించే ప్రయత్నం చేశారన్నారు. అటువంటి సంస్కృతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఏనాడు చేయలేదని, క్రమశిక్షణ పార్టీ కాబట్టి ఆనాడు నారా చంద్రబాబు నాయుడుకి ధైర్యంగా ప్రతి తెలుగుదేశం కార్యకర్త నిలబడి ప్రజలకు నష్టం కలిగించే విధంగా ఎవరు నడుచుకోలేదని గుర్తు చేశారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మాని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని కరటూరి పేర్కొన్నారు. ఎక్కడైనా రాజకీయాలు చేయండి గానీ దేవుడి మీద రాజకీయాలు మానుకోవాలి అని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కూసంపూడి రామకృష్ణ రాజు బాబు, ఉపాధ్యక్షులు తోట రజిని, ప్రధాన కార్యదర్శి గుడెల్ల నాగేంద్ర, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత నీలినాలుక వ్యాధి నివారణ
# టీకాల కార్యక్రమం ప్రారంభం

**మిర్యాలగూడ జులై 29 సూర్య న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలలో గల గొర్రెలు,మేకలకు ఉచిత నీలినాలుక వ్యాధి మూతి వాపు రోగం వారణ టీకాల కార్యక్రమం నేటి నుండి ప్రారంభం అయ్యింది.ఇందులో భాగంగా ఆలగడప, చింతపల్లి, పచ్చారుగడ్డ, వెంకటాద్రిపాలెం, గూడూరు గ్రామాలలో గల 3644 గొర్రెలు మేకలకు, ఉచిత టీకాలు వేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమాన్ని జిల్లా పశువైద్య,పశుసంవర్ధక అధికారి డా.జి వి.రమేష్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సహాయ సంచాలకులు డా.జె.వెంకట్ రెడ్డి,మండల పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా.యన్ దుర్గా రమాదేవి,తుంగపాడు పశువైద్య సహాయ శస్త్ర చికిత్సకులు డా.జ్ఞానేశ్వర్ ప్రసాద్ ,వి ఎల్ ఓ నజీర్,జె వి ఒ లు జానిపాష, కృష్ణ , ఎల్ ఎస్ ఏ లు నాగేందర్,రమ్య, నాగరాజు యాదవ్, శ్రీకాంత్,ఓ ఎస్ లు,గోపాలమిత్రలు, మైత్రిలు ఆలగడప, పచ్చరుగడ్డ గొర్రెల పెంపక దారుల సంఘాల అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్ , చిర్ర మల్లేష్ యాదవ్ పాల్గొన్నారు.మండలంలో గల గొర్రెలు పెంపక దారులందరూ కూడా ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాల్సిందిగా పేర్కొన్నారు





## మూడు నెలల్లో వంద పడకల హాస్పిటల్ పూర్తి చేస్తాం

**నియోజకవర్గ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్**

**చింతలపూడి జూలై 29 సూర్య న్యూస్ :** చింతలపూడి హాస్పిటల్ రోల్ మోడల్ గా తిర్చిదిద్దటమే లక్ష్యంగా పనిచేస్తున కూటమి ప్రభుత్వం అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హాస్పిటల్ కి వచ్చే ప్రతి పేషంట్ తో మర్యాద పూర్వకంగా వ్యవహరించి వారి కోసం ఎక్కువ సమయం కేటాయించాలి,అప్పుడే పేషెంట్లు తమ సమస్యలను డాక్టర్లకు మనస్ఫూర్తిగా చెప్పుకుంటారు. పాముకాటు పాయిజన్ కేసులు వెంటనే రికవరీ చేసే విధంగా వైద్యులు కృషి చేయాలి.అందరం కలిసికట్టుగా పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయి.నూతనంగా వచ్చిన మత్తువైద్య నిపుణులు, చిన్న పిల్లలు వైద్య నిపుణులు, హాస్పిటల్ కి వచ్చి పేషెంట్స్ కు మంచి సేవలు అందించాలి.కూటమి ప్రభుత్వం రాకముందు హాస్పిటల్ లో ఎన్నో సమస్యలు ఉన్నాయి, కూటమి ప్రభుత్వం వచ్చాక హాస్పిటల్ అభివృద్ధి కమిటీ వేసేక మంచి ఫలితాలు వచ్చాయి.సమస్యలు ఒకొక్కటిగా పరిష్కారం అవుతున్నాయి,ఇంకా ఉన్న సమస్యలపై దృష్టి పెడుతున్నాము వైద్యులు కొరత ఉంది జిల్లా అధికారులతో మాట్లాడటం జరిగింది. మనకి వైద్యులు వస్తారు. వచ్చే విధంగా జిల్లా అధికారులతో రోజు మాట్లాడటం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్,వైద్యులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## అనాథ బాలికలకు ఎమ్మెల్యే విజయ్ చంద్ర చేతుల మీదుగా
# సైకిల్లు పంపిణీ

**పార్వతీపురం జులై29సూర్య న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని సీతానగరం మండలం మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అనాథ బాలికలకు కేబిఎంబిఎఫ్సి సంస్థ సమకూర్చిన సైకిళ్లను ఎమ్మె ల్యే బోనెల విజయ్ చంద్ర చేతుల మీదుగా మంగళ వారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మరిపివలస ఉన్నత పాఠశాలలో విద్యా బోధన బేసుగ్గా సాగుతోందని, ఉపాధ్యాయులు జీతాలు కోసం కాకుండా ఏదైనా సాధించాలనే తపనతో పని చేస్తున్నారని వెల్లడించారు. విద్యార్థి దశ చాలా కీలకమైనదని ఇప్పుడు కష్టపడితే భవిష్యత్తులో సుఖ పడతారని విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి విద్యాభ్యాసం గురించి, పాఠశాలలో వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే బడి ఈడు గల పిల్లలను బడిలో చేర్పించిన పలువురు తల్లిదండ్రులను ఎమ్మెల్యే సన్మానించారు. నాణ్యమైన విద్యను అందిస్తున్న మరిపివలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి విద్యారంగానికి వారు ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర ప్రశంసించారు. నియోజకవర్గ పరిధిలోని పాఠశాలల్లో సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందికి ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే సూచించారు. బడి ఈడు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేయాలన్నారు.కాగా మరిపి వలస హైస్కూల్లో విద్యుత్ తీగలు క్రిందకి వేలాడుతూ ప్రమాదకరంగా ఉండటాన్ని పాఠశాల ఉపాధ్యాయులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వచ్చారు. ఈ మేరకు వినతిపత్రం అందజేసి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.దీని పై స్పందించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర వెంటనే విద్యుత్ వైర్లు తొలగింపు చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం,ఎంఈఓలు ఉపాధ్యాయులు సిబ్బంది, టిడిపి నాయకులు కార్యకర్తలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





## వ్యవసాయ శాస్త్రవేత్తలు, అదికారులసూచనల మేరకు పంటలు సాగు చేయాలి

**పుట్టపర్తి జులై 29 సూర్య న్యూస్ :** వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు సూచనలు మేరకు అదునులో పంటలు సాగు చేయాలని వ్యవసాయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ వాణి తెలిపారు. పుట్టపర్తి మండల పరిధిలోని బీడుపల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని ఆనంద్ వేరుశనగ పంట ను పరిశీలించి ప్రభుత్వం వారు సూచించిన ఎరువులను మందులను వాడాలని దాని ద్వారా అధిక దిగుబడును పొందాలని , రైతులు నష్టపోకుండా ప్రతి పంటకు భీమా చేయించుకోవాలని, పంటలు సకాలంలో వేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు శ్రీ వాణి తో పాటు ఇన్సూరెన్స్ కంపెనీ సిబ్బంది లక్ష్మి , రైతులు బీడుపల్లి జయప్ప, రాము, మారుతి, తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కల నెరవేరేనా..?

## అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణ పనులు.. అస్తవ్యస్తంగా డ్రైనేజీ సీసీ రోడ్ల పనులు

## డబ్బులు చెల్లించినా లబ్ధిదారులకు దక్కని ఇండ్లు.. సొంతంగా ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులు

**పులివెందుల టౌన్ జూలై 29సూర్య న్యూస్:** పేదలకు గూడు కల్పించాలన్న ఉద్దేశంతో గత వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం పులివెందుల పట్టణ సమీపంలోని ముద్దనూరు రోడ్డుకు కూత వేటు దూరంలో జగనన్న కాలనీ పేరుతో ఇళ్ళ నిర్మాణాలకు శ్రీకారం చుట్టింది.ఈ కాలనీలో దాదాపు 7వేల పైచిలుకు ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులను ఎంపిక చేసింది.ఈ ఇండ్ల నిర్మాణాలు చేపట్టేందుకు అప్పట్లో కోట్లాది రూపాయలను ఓ ప్రైవేట్ కంపెనీకి అప్పగించింది. అయితే జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక వసతులకు కల్పించాలన్న ఉద్దేశంతో ఆ కంపెనీ ప్రభుత్వం ఇచ్చే నిధులు సరిపోలేదని లబ్ధిదారుల నుంచి డిపాజిట్ కింద వేలాది రూపాయలు వసూలు చేశారు.

**అసంపూర్తిగా ఇళ్ల నిర్మాణ పనులు:-** ప్రస్తుతం పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీలో ఇండ్ల నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. కాలనీలలో కొన్ని ఇండ్లకు పునాదులు, మరికొన్ని ఇండ్లకు స్లాబులు, ఇంకొన్ని ఇండ్లు తలుపులు కిటికీలు అమర్చుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. అయితే కాలనీలో ప్రస్తుతం ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టి వేగవంతం చేయాలని వారు కోరుతున్నారు.

**అస్తవ్యస్తంగా డ్రైనేజీ, సీసీ రోడ్ల పనులు:-** జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణ పనులు నిలిచిపోవడంతో పాటు డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. కొన్ని వీధులలో సీసీ రోడ్లు, మరికొన్ని వీధులలో సీసీ రోడ్ల పనులు అసంపూర్తిగా ఉన్నాయి. మరికొన్ని వీధులలో అయితే సీసీ రోడ్డు పనులే మొదలు పెట్టలేదు. దీంతో ఆ వీధులలో కంపచెట్లు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయాలుగా మారాయి. అలాగే కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ కూడా అస్తవ్యస్తంగా మారింది. ఇక కాలనీలలో పూర్తయిన ఇండ్లకు కిటికీలు, తలుపులు అమర్చినా అవి కూలిపోయే స్థితిలో ఉన్నాయి. అలాగే ఇళ్లకు ఏర్పాటు చేసిన కిటికీలు, తలుపులను కొందరు దుండగులు అహరించారు.

**కమిటీల పేరుతో ప్రభుత్వం కాలయాపన:** అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇండ్ల కేటాయింపులలో









అవకతవకలు జరిగాయన్న కారణం చూపి ప్రభుత్వం జిల్లా కలెక్టర్, ఇతర అధికారులతో విచారణకు కమిటీ వేసింది. ఈ కమిటీ ఇళ్ల కేటాయింపుల విచారణ కాలయాపన చేస్తూ నిర్లక్ష్యం చేస్తుందని లబ్ధిదారులు వాపోతున్నారు.

**డబ్బులు చెల్లించినా లబ్ధిదారులకు దక్కని ఇళ్ళు:** జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలన్న ఉద్దేశంతో ఇళ్ల నిర్మాణ పనులు కాంట్రాక్టు దక్కించుకున్న కంపెనీ లబ్ధిదారుల నుంచి డిపాజిట్ సొమ్ము వసూలు చేసేందుకు శ్రీకారం చుట్టింది. అయితే ఇండ్ల లబ్ధిదారుల నుంచి విడతలవారీగా డబ్బులు వసూలు చేసేందుకు సిద్ధమైంది. అయితే లబ్ధిదారుల నుంచి మొదటి విడత కింద రూ. 10వేలు, రెండవ విడత కింద మరో రూ.25వేలు ఇలా ఒక్కో లబ్ధిదారుడి నుంచి వేలాది రూపాయలు చెల్లించారు. లబ్ధిదారులు వేలాది రూపాయలు చెల్లించినా ప్రస్తుతం ఇళ్ల నిర్మాణ పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. ఎప్పుడు నిర్మాణ పనులు పూర్తవుతాయోనని ఆందోళన చెందుతున్నారు.

**సొంతంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతున్న లబ్ధిదారులు:** జగనన్న కాలనీలో ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రస్తుతం ఇళ్లను నిర్మాణ పనులు జరగకపోవడంతో లబ్ధిదారులు సొంతంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నడంతో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టి ఎప్పుడు పూర్తి చేస్తారని, ప్రస్తుతం లబ్ధిదారులు అద్దె ఇంట్లో ఉంటూ అద్దె డబ్బులు కట్టుకోవడానికి ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో లబ్ధిదారులు సొంతంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపడుతున్నారు. దీంతో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతూ ప్రభుత్వం లబ్ధిదారులు కట్టిన డిపాజిట్ సొమ్మును వెనక్కి ఇవ్వాలని అధికారులను కోరుతున్నారు.

## మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు
# జడ్పీటీసీ పదవి ఏకగ్రీవంగా ఇవ్వాలి

**చక్రాయపేట జడ్పిటిసి తాటిగొట్ల శివప్రసాద్ రెడ్డి**


**వేంపల్లె జూలై 29సూర్య న్యూస్ :** మృతి చెందిన పులివెందుల జడ్పిటిసి మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జడ్పీటీసీ పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని, అదే మనం వారికి ఇచ్చే ఘనమైన నివాళి అని చక్రాయపేట మండల జడ్పీటీసీ శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ భగవంతుడి కార్యక్రమంలో పాల్గొని రథ చక్రాల కింద పడి అకాల మృతి చెందిన పులివెందుల జడ్పిటిసి సభ్యుడు తుమ్మల మహేశ్వర్ రెడ్డి కుటుంబానికి అన్ని పార్టీల నేతలు సహకరించాలని చేతులు జోడించి నమస్కరిస్తున్నానని తెలిపారు. ఎన్నికల కమిషన్ జడ్పిటిసి ఉప ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా సాటి జడ్పిటిసి సభ్యుడిగా స్పందిస్తున్నట్లు తెలిపారు. అన్ని పార్టీల నేతలను సవినయంగా కోరుతూ దయచేసి ఈ ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు కలిసి ఆ కుటుంబానికి అండగా నిలబడాలంటే ఈ ఉప ఎన్నికల్లో ఎలాంటి పోటీ పెట్టకుండా మహేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జడ్పిటిసి పదవిని ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు సహకరించాలని అన్ని పార్టీల నాయకులు, వారి అధినేతలను చేతులు జోడించి నమస్కరిస్తున్నానని అన్నారు. ఆ కుటుంబం తీవ్ర విషాదంలో ఉంది. ఇటువంటి సమయంలో మనమందరం మానవత్వం తో కూడిన మద్దతు తెలపాలని కోరారు. జడ్పిటిసి పదవి నుంచి మృతి చెందిన మహేశ్వర్ రెడ్డికి, వారి కుటుంబానికి ఇదే మన మందరం కలిసి ఇచ్చే ఘనమైన నివాళి అని భావిస్తూ మిమ్ములను వేడుకుంటున్నానని చక్రాయపేట జడ్పిటిసి శివప్రసాద్ రెడ్డి తెలిపారు.



## త్వరలో అందుబాటులోకి
# టీటీడీ కల్యాణమండపం

**భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్**

**వేంపల్లె జూలై 29సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం వైఫల్యం కారణంగా వేంపల్లి లో 6 సంవత్సరాలుగా మూత పడ్డ టీటీడీ కల్యాణమండపం త్వరలో అందుబాటులో కి వస్తుందని



భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ తెలిపారు. ఈ మేరకు స్థానిక భాజపా నాయకులతో కలసి కల్యాణమండపం లో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 20 తారీకున టీటీడీ పాలక మండలి సభ్యులు భానుప్రకాష్ రెడ్డి ని కలసి అసంపూర్తిగా నిలిచిపోయిన టీటీడీ కళ్యాణమండపాన్ని తెరిపించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అందుకు స్పందించిన టీటీడీ అధికారులు కల్యాణమండపం లో పనులు ప్రారంభించడం శుభపరిణామమని చెప్పారు. కూటమి ప్రభుత్వం చొరవ వల్లే ఇది సాధ్యమౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవి యాదవ్ , ప్రసాద్ , జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు పేరుతో ఆటో కార్మికుల పొట్ట కొట్టొద్దు

## ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి,పరిహారం చెల్లించాలి-సిఐటియు

**పార్వతీపురం జూలై 29 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తున్నదని,దీనివలన లక్షలాదిమంది ఆటో కార్మికుల ఉపాధి పోతుందని ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని,ప్రతి ఏడాది పరిహారం చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ,గొర్లి వెంకటరమణ డిమాండ్ చేశారు. మంగళవారం పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎన్నికలలో ఓట్ల కోసం అనాలోచిత పథకాలు అమలు చేసి కొంతమందికి మేలు చేస్తున్నప్పటికీ మరి కొంతమందికి తీవ్ర నష్టం చేకూర్చే హామీలు ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పార్వతీపురం మన్యం జిల్లాలో సుమారు ఐదు వేల మంది కార్మికులు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఈ ఉచిత బస్సు పథకం వలన సుమారు 15 వేల మంది ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోతారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పథకం వలన నష్టపోతున్న ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపించాలని,ఆటో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక పథకం అమలు చేయాలని ప్రతి ఏడాది పరిహారం చెల్లించాలని,ఇప్పటికే తీసుకున్న ఆటో రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే నిరుద్యోగం ప్రబలుతున్న నేపథ్యంలో చదువుకున్న యువకులంతా వేరే ఉపాధి లేక ఆటో వృత్తి పై ఆధారపడుతున్నారని అలాంటి వారి ఆశలు అడియాసలు కాకుండా వారి యొక్క ఉపాధిని పరిరక్షించేందుకు శాస్త్రీయమైన విధానాన్ని రూపొందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పార్వతీపురం కన్వీనర్ బి సూరిబాబు,పట్టణ పౌర సంక్షేమ సంఘం కార్యదర్శి సంచాన ఉమామహేశ్వరరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నాగభూషణ్, సింహాచలం, కార్తీక్, అప్పలనాయుడు,నారాయణ, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## ప్యాచ్ వర్క్ ప్రారంభించిన ఆస్పత్రి కమిటీ మెంబర్
# చిలకల రాజగోపాల్

**పామిడి జులై 29 సూర్య న్యూస్:** మండల ప్రజలకు నిరంతంగా సేవలు అందించాలని ఉద్దేశంతోనే పామిడి గవర్నమెంట్ హాస్పిటల్ నందు బిల్డింగ్ పై గతంలో కొంతమంది



కాంటాక్ట్ లో నాశరకం పనులు చేయడం వలన పై కప్పు డ్యామేజ్ కావడంతో ఎప్పుడైనా ప్రమాదం జరుగుతున్న ఉద్దేశంతో పామిడి ప్రభుత్వాసుపత్రి కమిటీ మెంబర్ చిలకల రాజగోపాల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ తెలియజేయగా వెంటనే స్పందించి ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బంది కలిగించకుండా పనులు చేయించాలని ఆదేశించారు. అందులో భాగంగానే మంగళవారం కాంట్రాక్టర్లు పిలిపించి ప్యాచ్ వర్క్ ప్రారంభించారు అనంతరం రాజగోపాల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ఆదేశాలతో ఎక్కడైనా నాసిరకం కాంట్రాక్టర్లు పనులు చేస్తే వెంటనే వారిపై చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బంది ప్యాచ్ వర్క్ చేయాలని ఆదేశించారు.

## మాదక ద్రవ్యాలు అమ్మడమే కాదు...
# సేవించడం కూడా నేరమే: ఏ ఎస్ ఐ.శేషయ్య

**యువత డ్రగ్స్ గురించి చర్చించుకోవాలి..మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య**

**మానసిక ఒత్తిడి జయించేందుకు మత్తు కాదు యోగ మార్గం కావాలి..స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు**

**లింగాల జూలై 29సూర్య న్యూస్:** మాదక ద్రవ్యాల గురించి నేటి యువత చర్చించుకోవాలని లింగాల ఏ ఎస్ ఐ శేషయ్య పేర్కొన్నారు. లింగాల మండలం పెద్ద కుడాల గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నివారణ పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ఐ శేషయ్య మాట్లాడుతూ గంజాయి, కోకైన్, పొగాకు లాంటి మాదక ద్రవ్యాలతో పాటు మత్తు పానీయలు అమ్మడం తో పాటు సేవించడం కూడా నేరమే కాబట్టి వాటి జోలికి పోకుండా ఉండటం తోనే అసాంఘిక కార్యక్రమాలు నివారించే దిశగా అడుగులు వేయడం విద్యార్థి దశ నుండే సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణయ్య, మాట్లాడుతూ విద్యార్థులు, యువకులు నిత్యం డ్రగ్స్ అంటే మాదక ద్రవ్యాలు, మత్తు పానీయలు గురించి నిత్యం చర్చించుకోవడం ద్వారా కూడా మాదక ద్రవ్యాలు అరికట్టేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, మాట్లాడుతూ చదువు లో గాని, వేరే ఏ విషయాలలో అయినా మానసిక ఒత్తిడి తో ఉన్న సమయంలో మత్తు బారిన పడకుండా యోగ చేయడం ఎంతో ప్రయోజనం ఉంటుంది అని తద్వారా ప్రతి ఒక్కరు యోగ చేయడం వలన ఆరోగ్యం గా ఉంటారని అన్నారు. అనంతరం మాదక ద్రవ్యాల నివారణ పోస్టర్ లు విడుదల చేశారు. అలాగే లింగాల ప్రాథమిక వైద్యాశాల మరియు స్నేహిత అమృత హస్తం సేవాసమితి ల సంయుక్త ఆధ్వర్యంలో రక్త గ్రూప్ నిర్ధారణ మరియు రక్తహీనత పరీక్షలు నిర్వహించి ఫలితాలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఇన్ ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు వాసుదేవ రెడ్డి, ప్రాథమిక వైద్యాశాల సూపర్ వైజర్ ఆశియా బేగం, మురారి చింతల మిడ్ హెల్త్ హెల్త్ ప్రొవైడర్ పుష్పావతి, ఏఎన్ఎం అనురాధ, పాఠశాల ఉపాధ్యాయ బృందం నాగార్జున, రెడ్డి, సెల్వరాజ్, సుధారాణి, యుగంధర్, అంకాల్ రెడ్డి, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ మోసం గ్యారంటీ
# కార్యక్రమలో చిర్ల జగ్గిరెడ్డి

**కొత్తపేట జూలై 29 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్నబాబు షూరిటీ మోసం





గ్యారంటీ కార్యక్రమం మంగళ వారం కొత్తపేట నియోజక వర్గంలో కొత్తపేట మండలంలో మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు అధ్యక్షతన నిర్వ హించబడింది. ఈ కార్యక్ర మంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆయనతో పాటు కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు సిరిపురపు శ్రీనివాస రావు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ ,జడ్పీటీసీ, ఎంపీపీ, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు , చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## డా డి.ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం

**బుక్కరాయసముద్రం జులై 29 సూర్య న్యూస్:** మండలంలోని కొర్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డా. డి. ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమాన్ని డాక్టర్






అంబేద్కర్ బాలికల రెసిడెంట్ పాఠశాలలో నిర్వహించారు బాలికలందరికి వైద్య పరీక్ష కంటి పరీక్షలు జరిపి చిరువ్యాధులకు మందులు ఇవ్వడం జరిగినది. అనీమియా గురించి డాక్టర్ మాట్లాడుతూ అనీమియా ఇది ఒక వ్యాధి కాదని ఇది ఒక రక్త హీనత లోపమని బాలికలైతే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా 11% హిమోగ్లోబిన్ శాతం ఉండాలి ప్రతి విద్యార్థి వ్యక్తి గత శుభ్రత పాటించి భోజనం ముందు మలవిసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకొని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అనీమియా ను మూడు విధాలుగా ఉంటాయని 1.తీవ్ర రక్త హీనత 2. మధ్యస్థ రక్త హీనత 3. స్వల్ప రక్త హీనత గా గుర్తిస్తారని అలా గుర్తించిన రక్త హీనత ఉన్న వారికి ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలను 100 రోజులు చికిత్స ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టి. మోహన్ బాబు,సామాజిక ఆరోగ్య అధికారి , గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ న్. సునీత, యం పర్వీన్ డూప్యూటీ ఆరోగ్య అధికారి, మాధవి లత స్టాఫ్ నర్స్,కరుణాకర్ ల్యాబ్ టెక్షియన్, ఏఎన్ఎంఎస్ %వా%.వరలక్ష్మి , ఆదిలక్ష్మి, మల్లేశ్వరి, ఎం ఎల్ హెచ్ పి ఎస్ రామహారిక,నాజీయా, కల్పనా, శిల్ప ఆశాలు హరిత, తిరూపాలమ్మ ,రాములమ్మ, సరస్వతి, ఊర్మిళ,ధరణి,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో విద్యుత్ సౌదా గోడపత్రాల విడుదల

**పులివెందుల టౌన్ జూలై 29సూర్య న్యూస్:** ఆగస్టు 7వ తేదీన ఛలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని జయప్రధం చేయాలని మంగళవారం యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) పులివెందుల విద్యుత్ కళాక్షేత్రం నందు విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికు ల సమస్యలపైన గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి యుఈసిడబ్ల్యుయు సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు సీఐటీయూ, జిల్లా నాయకులు గఫూర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన విధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా కోటి రూపాయలు ఇన్సూరెన్స్ కార్మికులకు ఇవ్వాలని తెలిపారు. గత 20 ,25 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు అందర్నీ రెగ్యులర్ చేయాలని అలాగే 2022 పిఆర్సి అరియర్స్ ను రెగ్యులర్ ఉద్యోగులకు ఇచ్చిన విధంగా కాంట్రాక్టు కార్మికులకు కూడా ఇవ్వాలని అలాగే కొత్త ఆపరేటర్లందరికి పాత ఆపరేటర్లతో సమానంగా జీతాలు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్లు అందరినీ స్కిల్ చేసి స్కిల్ వేతనం ఇవ్వాలని ప్రతి సబ్ స్టేషన్ లో నైట్ వాచ్ వినియోగించాలని అలాగే కార్మికులకు అనారోగ్యం పాలైన యాక్సిడెంట్ గురైన ఉచితంగా అన్లిమిటెడ్ హెల్త్ కార్డులను కార్మికులకు ఇవ్వాలని



అలాగే రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కానందున ఆగస్టు 8వ తేదీన యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్క్ వచ్చింది. సిఐటియు ఆధ్వర్యంలో చలో విద్యుత్ సౌదా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి ఒక్క కాంట్రాక్టు కార్మికుడు ఈ ఆందోళన పోరాటంలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. వేంపల్లి సబ్ డివిజన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది కమిటీ సభా డివిజన్ కమిటీ అధ్యక్షులుగా సి.సిద్ధారెడ్డి కార్యదర్శిగా చంద్రారెడ్డి ఉపాధ్యక్షులుగా నాగభూషణం రెడ్డి, ఇసి గంగిరెడ్డి, కె. రవికుమార్ రెడ్డి, సహయ కార్యదర్శి గా సాయి రాంరెడ్డి, గంగాధర్, భాస్కర్, ట్రెజరర్ పి. భాస్కర్ బాబు , కమిటీ సభ్యులు రవి, రామచంద్రారెడ్డి, భక్తవత్సల్ రెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, మహీర్ ఆలీ, విష్ణువర్ధన్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ పులివెందుల డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ రెడ్డి, కార్యదర్శి హరినాథ్ రెడ్డి పులివెందుల సబ్ డివిజన్ కార్యదర్శి చంద్రమౌళి, వేంపల్లి సబ్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సిద్ధారెడ్డి చంద్రారెడ్డి విద్యుత్ కార్మికులు మధుసూదన్, శేఖర్, మస్తాన్ వల్లి, గణేష్, అమర్నాథ్ రెడ్డి, కుమార్ రెడ్డి, బాలు, మహేశ్వర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, రవీంద్ర, అరుణ్ కుమార్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మహీర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పులివెందుల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గురు మోహన్ రెడ్డి కి వినతి పత్రం అందించారు.

# రైతు అవతారం ఎత్తిన ఎమ్మెల్యే

**బాలగుడబలో రైతులతో కలిసి వరి ఉబాలు వేసిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర**

**పార్వతీపురం జూలై 29 సూర్య న్యూస్ :** రైతే దేశానికి వెన్నెముక అని, ఆ రైతు లేనిదే పంటలు పండవని,రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని





పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళ వారం పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామంలో కరీఫ్ వరి ఉబాలును ఆయన పరిశీలించారు .రైతులతో, మహిళలతో కలిసి ఆయన వరి ఉబాలు నాటారు.రైతు అవతారం ఎత్తిన ఎమ్మెల్యేను చూసి నాయకులు, కార్యకర్తలు,రైతులు,ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాన్ని గుర్తించే ప్రభుత్వం ఏదైతే ఉందో అదే మన కూటమి ప్రభుత్వం అని అన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంట బాగా పండి ప్రతి రైతు సస్యశ్యామలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# హైవేపై జంక్షన్ ఏర్పాటు చేయాలని ఆందోళన

**సీతారామపురం జులై 29 సూర్య న్యూస్:** సీతారామపురం నుండి ఉదయగిరి మీదుగా కావలి వరకు నూతనంగా నిర్మించిన 167 బిజీ జాతీయ రహదారి మార్గ మధ్యం లోని





పోలం గారి పల్లి కూడలి వద్ద నేషనల్ హైవే జంక్షన్ ను ఏర్పాటు చేయాలని పొలం గారి పల్లి చుట్టుపక్కల సుమారు 8 గ్రామాల ప్రజలు మంగళవారం పొలం గారి పల్లి వద్ద జాతీయ రహదారిపై ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళన చేపట్టిన ప్రజలు మాట్లాడుతూ జాతీయ రహదారి నిర్మాణ పనులు ప్రారంభించినప్పటి నుండి అనేక ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల కంటే ఎత్తులో జాతీయ రహదారి నిర్మించడం, రోడ్డుకు ఇరువైపులా డ్రైనేజీ కాలువలు లేకపోవడంతో వర్షపు నీరు నేరుగా ఇళ్లలోకి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం గ్రామాల వద్ద రోడ్లపై విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేసి, సూచిక బోర్డులను ఏర్పరచాలన్నారు. అదేవిధంగా పోలంగారిపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారి నుండి ప్రక్క గ్రామాలలోకి వెళ్లే క్రాస్ రోడ్డుపై ప్రమాద హెచ్చరిక గుర్తులను ఏర్పాటు చేయాలని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శ్రీనివాసులు, ముత్తూరు సుమన్, తోకల రామచంద్ర, 8 గ్రామాల ప్రజలు ఆందోళన చేపట్టారు.

## రాగంపేట లో సీలింగ్ భూములను పేదలకు
# ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి

**ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్**

**గండేపల్లి జులై 29 సూర్య న్యూస్:** గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామంలో సర్వే నెంబర్ 204 లో ఉన్న ఎనిమిది ఎకరాలు సీలింగ్ భూమిని జడ్ .రాగంపేట, నీలాద్రి పేట కు చెందిన దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు. మంగళవారం నీలాద్రి పేట లో ఇళ్ల స్థలాల సమస్య పై ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఇళ్లులేని నిరుపేదలు పెద్ద ఎత్తున సమావేశమయ్యారు. అనంతరం ధర్నా నిర్వహించారు. ఈ సమావేశానికి పిడిఎస్యు (వి) రాష్ట్ర కార్యదర్శి కే సతీష్ అధ్యక్షత వహించగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు , జిల్లా అధ్యక్షులు వల్లూరి రాజబాబు, ఏఐఎఫ్ టు యు ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, అధ్యక్షులు మడికి సత్యం, ప్రగతిశీల మహిళా సంఘం ( స్త్రీ విముక్తి) నాయకులు రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వరరావు, ఎల్లే సత్తిబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేకమంది ఇబ్బంది పడుతున్నారని, ఇళ్ల స్థలాలు పంపిణీ చేశామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకవర్గ పార్టీలు ప్రజల ఇళ్ల స్థలాల సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించలేదని విమర్శించారు. గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో నేటికీ అనేకమంది ఇళ్ల స్థలాలు లేక అద్దె ఇళ్లలోనూ, చెరువు గట్ల మీద, రోడ్డు వారన గుడిసెలలో దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన విధంగా గండేపల్లి మండలం జడ్. రాగంపేట గ్రామంలో 204 సర్వే నెంబర్ లో సుమారు 8 ఎకరాల సీలింగ్ భూమి నిరుపయోగంగా ఉందని, ఆ భూమిని జడ్. రాగంపేట, నీలాద్రి పేట గ్రామాలకి చెందిన దళిత, ఇతర పేదలకు మూడేసి సెంట్లు చొప్పున ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు జాను, శభాష్టియన్, నాగమణి ,ఇళ్ల స్థలాలు పోరాట కమిటీ నాయకులు దూళ్ళ ఆశీర్వాదం , నందా లక్ష్మి, ఏ .వీరగనిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి సముద్ర ఫ్లెక్స్ అధినేత గణేష్ సమకూర్చిన నిత్యవసర వస్తువులు

**అందజేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి**

**జగ్గంపేట జూలై 29సూర్య న్యూస్:** జగ్గంపేట స్థానిక సముద్ర ఫ్లెక్సీ ప్రింటింగ్ కార్యాలయం వద్ద సముద్ర ఫ్లెక్స్ అధినేత గణేష్ ఆర్థిక సాయంతో పేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు



సమకూర్చగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలచర్ల నాగేంద్ర చౌదరి ముఖ్య అతిథి గా హాజరై శ్రీను కుటుంబానికి నిత్యవసర వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, మానవసేవే మాధవ సేవగా భావించి అనేక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్న యువ నాయకులు, ఆధ్యాత్మిక సేవకులు పాలచర్ల నాగేంద్ర చౌదరిని స్ఫూర్తిగా తీసుకుని ఈరోజు చిరు ప్రయత్నం గా ఈ పేద కుటుంబానికి అన్ని రకాల నిత్యవసరస్తులు నాగేంద్ర చౌదరి చేతుల మీదుగా అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుంకర సతీష్, సీనియర్ రిపోర్టర్ రాజు, సముద్ర ఫ్లెక్స్ ప్రింటింగ్ స్టాఫ్, గణేష్ ట్రెండ్ సర్కిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై టి డి పి నాయకుల వేధింపులు ఆపాలి

**హిందూపురం జూలై 29సూర్య న్యూస్:** టిడిపి నాయకులు మహిళల పై చేస్తున్న వేధింపులు, దాడులు వెంటనే ఆపాలి అని ధ్వజమెత్తిన వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ టిఎన్.దీపిక .గత వారం రోజుల క్రితం ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికురాలు రుక్సానా అనే మైనార్టీ మహిళను టిడిపి పార్టీకి చెందిన యువ నాయకుడు యుగంధర్ (చింటూ), అమర్ అనే వ్యక్తులు లైంగికంగా వేధింపులకు గురిచేసి, ఆమెను మానసంగా హింసించి, తమ పై పెట్టిన కేసును వెంటనే వెనక్కు తీసుకోకపోతే చంపేస్తామని బెదిరించడంతో ఆ మహిళ న్యాయం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దీపిక వేణు రెడ్డి ని ఆశ్రయించారు. ఈ సందర్భంగా ఆ మహిళకు న్యాయం చేయాలనిమంగళవారం పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులతో కలసి రోడ్డు పై బైఠాయించి, ఆ మహిళకు న్యాయం చేకూరే విధంగా పోలీసులు వ్యవహరించాలని,





గౌరవ ఎమ్మెల్యే బాలకృష్ణ మరియు పిఏలు ఇలాంటి అరాచకాలను అరికట్టాలని, నిరుపేదలకు న్యాయం చేసే విధంగా తమ పాలన సాగించాలని మండిపడ్డ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ టి ఎన్.దీపికమ్మ మైనార్టీ మహిళను వేధించిన టిడిపి నాయకుల పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డి, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ఏ.శివ, రాష్ట్ర యువజన విభాగం జాయింట్ సెక్రెటరీ చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా మరియు నియోజకవర్గ అనుబంధ విభాగ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సమస్యలు
# వెంటనే పరిష్కరించాలి

**ఆలూరు జూలై 29 సూర్య న్యూస్ :** సిపియం పార్టీ జిల్లా కమిటీ పిలుపు లో భాగంగా ఆలూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం






జిల్లా పరిషత్ ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల ఆదర్శ పాఠశాల , కళాశాల విద్యార్థులు పలు సమస్యలను సిపిఎం బృందం పరిశీలించడం జరిగింది .ఈ సందర్భంగా తరగతి గదులు ఉపాధ్యాయుల కొరత మంచి నీళ్లు సమస్య, మధ్యాహ్న భోజనం పాఠశాల దుస్తువులు ,పుస్తకాలు తదితర అంశాలను పాఠశాలల విద్యార్థులను, ప్రధాన ఉపాధ్యాయ , ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజనమును పరిశీలించడం జరిగింది ,ఈ సందర్భంగా సిపిఎం ఆలూరు ప్రాంతీయ కార్యదర్శి పి, హనుమంతు ,సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి మాట్లాడుతూ ఆలూరు ప్రభుత్వ బాలుర పాఠశాల 1 నందు ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని ,24 మంది ఉపాధ్యాయులు ఉండాల్సిన చోట ఏడు మంది మాత్రమే ఉన్నారని, త్రాగునీటి సమస్య తో విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని, బోరు నీరు తాగి అనారోగ్యానికి గురవుతున్నారని ,ఆదర్శ పాఠశాలలో కొరత లో ఉన్న అదనపు గదులను పూర్తి చేయాలని ,చెడిపోయిన నీటి ప్లాంట్ ను బాగు చేయించాలని ,బాలికల పాఠశాల లో త్రీఫేస్ విద్యుత్ లేనందు వల్ల తరగతి గదులలో విద్యుత్ తీగలు కాలిపోయి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ,ఆరవ తరగతి విద్యార్థులకు పుస్తకాలు, పాఠశాల దుస్తువులు వెంటనే ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు ,ఈ సమస్యలన్నింటిపై మండల విద్యాధికారి కోమలాదేవి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, వెంటనే సమస్యలు పరిష్కరించకపోతే విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం ఆలూరు ప్రాంతీయ నాయకులు కృష్ణ ,మైన విటల్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయంలో మెళకువలను
# తెలుసుకోవాలి – ఏడీఏ చెంగల్రాయుడు

**నానో ఎరువుల వాడకాన్ని పెంచండి - ఏవో ఆనంద్ లోకదళ్**

**పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ అధికారులు**

**హొళగుంద జూలై 29 సూర్య న్యూస్:** మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రైతన్నలు వ్యవసాయంలో నూతన మెళకువలను తెలుసుకొని వ్యవసాయంలో అధిక దిగుబడులు





పొందాలని ఏడిఏ చెంగల్రాయుడు, ఏవో ఆనంద్ లోకదళ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మంగళవారం స్థానిక హొళగుందలోని పలు పంట పొలాలలో తిరిగి రైతులు వేసిన పంటలను పరిశీలించి వారికి అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. స్థానిక వ్యవసాయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పద్ధతులను మార్చి, నూతన పద్ధతుల ద్వారా లాభసాటి వ్యవసాయం చేసేలా వారికి నూతన మెలకువలను వివరించారు. అలాగే రైతులు వ్యవసాయ అధికారులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి నూతన వ్యవసాయ పద్ధతులను తెలుసుకోవాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క రైతు యూరియా వాడకాన్ని ఏ విధంగా వాడాలో తెలుసుకొని నానో యూరియాను వాడేలా రైతులకు అవగాహన కల్పించే బాధ్యత సంబంధిత వ్యవసాయ అధికారులదని అన్నారు. ఫర్టిలైజర్ షాపు యజమానులు రైతులకు యూరియాను ఎమ్మార్పీ ధరలకే అమ్మాలని, రైతుకు కచ్చితంగా సరుకులకు సరిపడా బిల్లులు చెల్లించాలన్నారు. ప్రతి షాపులో ధరల పట్టికలు మరియు రికార్డులను ప్రతిరోజు తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందులు మరియు బయో మందులు అమ్మరాదని, అమ్మినట్లు తెలిస్తే అట్టి వారిపై క్రిమినల్ కేసులు బనా ఇస్తామని హెచ్చరించారు. ప్రతి డీలరు తమ సేల్స్ రిపోర్ట్స్ ను ప్రతి నెల 5వ తేదీన తప్పనిసరిగా ఏవో కు పంపి, లెక్కలు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విరుపాక్షి, ఎంపిఈఓలు నరసింహులు, ఉత్తంకుమార్, వి ఏ ఏలు అనిల్ ,రాజు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయండి

**పోస్టర్లు విడుదల చేసిన విద్యార్థి సంఘం నాయకులు**

**చిలమత్తూరు జులై 29 సూర్య న్యూస్ :** ఆగస్టు4,5,6 తేదీలలో నంద్యాల నగరంలో జరుగు పీ డీ ఎస్ యూ రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డీ ఎస్ యూ) జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో భాగంగా మండల పరిధిలో నున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యా వ్యతిరేకంగా విధానాలపై చర్చించి భవిష్యత్ కార్యచరణ రూపొందించుకోవడం కోసం నంద్యాల నగరంలో జెకె ఫంక్షన్ హాల్ నందు రాష్ట్ర క్లాసులు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ రాష్ట్ర క్లాసులకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరైతున్నారని అన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యా వ్యవస్థని ప్రైవేటీకరణ, కాసాయికరణ చేయడానికి సిద్ధమైందని అన్నారు. విదేశీ విశ్వవిద్యాలయంలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19,20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. యువగలం పాదయాత్రలో విద్యారంగానికి ఇచ్చినటువంటి హామీలు నారా లోకేష్ గారు తక్షణమే అమలు చేయాలని అన్నారు. పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేస్తావో చెప్పాలని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు ధరలు అనుగుణంగా మేస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నంద్యాల నగరంలో జరుగు రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులు జయప్రదం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు పి.డి.ఎస్ యూ జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ మరియు మండల నాయకులు అభిషేక్ బాబావలి పాల్గొన్నారు.

## శింగనమల లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా ప్లీనరీ సమావేశాలను
# జయప్రదం చేయండి

**ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ**

**రాయదుర్గం జూలై 29 సూర్య న్యూస్:** ఆగస్టు 04,05 సింగనమల నియోజకవర్గం కేంద్రంలో జిల్లా ప్లీనరీ సమావేశాలు ఎస్ఎఫ్ఐ ప్లీనరీ సమావేశాల పోస్టర్లను రాయదుర్గం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ లోఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. రాష్ట్రంలోని విద్యా రంగంలో ఉన్నవంటి సమస్యలు పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాటానికి శ్రీకారం చుట్టడం ప్రణాళిక సిద్ధం చేసి పోరాటం నిర్వహించాలని ఈ జిల్లా ప్లీనరీ సమావేశం సింగనమల మండల కేంద్రంలో ఆగస్టు 04,05 తేదీల్లో నిర్వహించడం జరుగుతుంది. కేంద్రంలో మూడవసారి అధికా రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం విద్య వ్యవస్థ పూర్తిగా నాశనం చేయడం కోసం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా విద్యను కాషాయకరణ ప్రైవేటీకరణ చేయడంలో ప్రయత్నం భాగంగా ఇప్పటికై దేశం ఉన్నవంటి అన్ని సెంట్రల్ యూనివర్సిటీ ఆర్ఎస్ఎస్ వాదనలను ప్రొఫెసర్స్ గా నియమకాలు చేస్తున్నారు. ఇది సరైన విధానం కాదు అదే విధంగా ప్రైవేటీకరణ చేయడంలో బిజెపి ముందు భాగంలో ఉంటుంది అందులో ప్రధానంగా రాష్ట్ర విద్య రంగం కు కేటాయించవలసిన బడ్జెట్ కేటాయించకపోవడం రాష్ట్ర ఉమ్మడి జాబితా ఉన్న విద్య హక్కులను కేంద్రంలో బిజెపి కలరాస్తుంది అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం అధికారంలో




వచ్చి దాదాపు సంవత్సరం పూర్తి అయినప్పటికీ ఉన్న విద్యకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ 6400 కోట్లు రూపాయలు పెండింగ్ ఉన్నా వాటి గురించి రాష్ట్ర ప్రభుత్వం తమకు ఏమాత్రం పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తికావస్తున్న ఇప్పటివరకు డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించకపోవడం చాలా దౌర్భాగ్యం డిగ్రీ అడ్మిషన్స్ ప్రారంభించాలని ఆఫ్లైన్ విధానంలోనే కొనసాగించాలి మేజర్ మైనర్ విధానాలను రద్దు చేయాలని ఇంటెన్షిప్ విధానాన్ని పూర్తిగా ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న పీడీ పోస్టులు భర్తీ చేయాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమయం పాత పద్ధతిలోనే కొనసాగించాలి ఎయిడెడ్ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలి పాఠ్యపుస్తకాలు అందజేయాలి. అదేవిధంగా పేద మధ్య తరగతి విద్యార్థులు విద్య అభ్యసిస్తున్న సంక్షేమ హాస్టల్లో దాదాపు మెస్ కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయలేదు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ చార్జీలు నెలకు 3000 రూపాయలు పెంచాలి. అదేవిధంగా ఇప్పటి యూనివర్సిటీలో అధ్యాపక పోస్టులు ఖాళీగా ఉన్న వంటి గురించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడటం లేదు ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేయాలి. ఈ సమస్యలను పరిష్కారం కోసం భవిష్యత్తు పోరా టాలకు ప్రణాళిక సిద్ధం చేయడానికి ఈ ప్లీనరీ సమావేశం నిర్వహించడం జరుగుతుంది. ఈ ప్లీనరీ సమావేశాలు లో విద్యార్థులు మేధావులు పాల్గొని విజయవంతం చేయాలని మనవి ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేష్, శ్రీ సాయి, వల్లి ముత్తప్ప, కిరణ్ కుమార్, ఆదర్శ్, మణికంఠ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హెన్నూరు రోడ్డును పరిశీలించిన
# ఈఈ మురహరి రెడ్డి

**హొళగుంద జూలై 29 సూర్య న్యూస్:** మండలంలోని హెన్నూరు ప్రధాన రహదారి మరమ్మతు పనులను మంగళవారం పంచాయతీరాజ్ పిఐయు ఈఈ మురహర రెడ్డి







మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత శాఖ అధికారులు ధనీ బాబు,డిఈఈ భాస్కర్, ఏఈ వాసుదేవ మూర్తి, మరియు సుగుణ కన్స్ట్రక్షన్స్ గుత్తేదారులతో కలిసి పనుల యొక్క నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. 30 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో నిర్మాణం చేపట్టిన రహదారి పనులపై నాణ్యతా ప్రమాణాలను పరిశీలించామని తెలిపారు. అలాగే చిన్నహేట, సమ్మతగేరి, ఇతర రహదారులను సైతం పరిశీలించి నివేదికను తయారు చేశామన్నారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు రహదారిని అందుబాటులోకి తేవాలని సంబంధిత గుత్తేదారుకు సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంతా రహదారుల పనులను సైతం ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో సుగుణ కన్స్ట్రక్షన్స్ గుత్తేదారులు, సంబంధిత పీ ఆర్ పీఐయు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

**పామిడి జులై 29 సూర్య న్యూస్:** పట్టణంలో నేషనల్ హైవే సమీపంలో ఉన్నటువంటి నిజాముద్దీన్ కాలు సంబంధిత వ్యాధితో బాధపడుతుంటే నిజాముద్దీన్ కుటుంబ సభ్యులు




అభయా బ్లడ్ డోనర్స్ సంప్రదించగా వెంటనే స్పందించి పామిడి పట్టణం ఎద్దులపల్లి రోడ్డు నివాసముంటున్నటువంటి ఈశ్వర్ ఆచారికి రక్తం కావాలన్నారు. వెంటనే ఏమాత్రం ఆలోచించకుండా ఈశ్వరాచారి రక్తదానం చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నాను అభయ బ్లడ్ డోనర్ సమస్త సభ్యులు ఈ మధ్యకాలంలో చాలామంది రక్తదానం చేయాలని ఉత్సాహంగా ఉన్నారు. ఎందుకంటే రక్తదానం చేయడం వల్ల ఎదుటివారి ప్రాణాలు కాపాడటమే కాక ఎంతోమందికి గుర్తుండేలా చిరస్థాయిగా నిలబడిపోతామని తెలియజేశారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం పోస్టర్ ఆవిష్కరించిన జనసేన


**జగ్గయ్యపేట జూలై29 సూర్య న్యూస్:** ఆగష్టు2 వ తేదీన జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను జన్మదిన సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆరోజు



ఉచిత మెగా వైద్య మరియు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నారు. మంగళవారం దీనికి సంబంధించిన పోస్టర్ను విడుదల చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆగష్టు 2 వ తేదీన జగ్గయ్యపేట పట్టణంలోని బస్ స్టాండ్ సెంటర్ లోని ఉక్కు కళా వేదిక హాల్ నందు విజయవాడ బెస్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య మరియు రక్తదాన శిబిరం, విజయవాడ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ శిబిరంలో గుండె, నరాల,ఊపిరితిత్తులు,ఎముకలు మరియు జనరల్ మెడిసిన్ డాక్టర్లచే వైద్య సేవలు అందిస్తారని అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ మరియు పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫాం అందజేసిన
# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట జూలై29 సూర్య న్యూస్:** పట్టణంలోని మిట్టగూడెంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన 52 మంది విద్యార్థినులకు యూనిఫారాలను జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల



కుమార్ రాజా వితరణగా ఇచ్చారు. వీటిని శాసనసభ్యులు శ్రీరాం రాజ గోపాల్ (తాతయ్య) చేతులమీదుగా మంగళవారం విద్యార్థులకు అంద జేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుక బడిన కుటుంబాల పిల్లలకు విద్యలో ప్రోత్సాహం లభించాలి. సమాజంలో ప్రతి ఒక్కరూ చదువుతో ఎదగాలని మనందరి ఆకాంక్ష అన్నారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూకల కుమార్ రాజా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్ కోసం చిన్న సహాయం చేసినందుకు సంతోషంగా ఉంది. ప్రతి విద్యార్థి చదువులో మెరుగై,సమాజానికి ఉపయోగపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, మున్సిపల్ కమిషనర్ తులసి కృష్ణారావు,కౌన్సిలర్ గొట్టే నాగరాజు, గింజుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పులుల సంరక్షణ.. ప్రకృతి పరిరక్షణ

**మహానంది జూలై 29 సూర్య న్యూస్ :** పులుల సంరక్షణ ప్రకృతి పరిరక్షణ అని ఫారెస్ట్ రేంజర్ నజీర్ జ అన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం లోని ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలలో అంతర్జాతీయ పుల్ల దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'నేషనల్ టైగర్ కన్జర్వేటివ్ అథార్టీ' సంస్థ అమలు చేస్తుంది. ఈ సంస్థ 'ది మినిస్టరీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ ఆధ్వర్యంలో పనిచేస్తుంది. ఈ 'ప్రాజెక్ట్ టైగర్' అనేక రిజర్వ్‌లు ఏర్పాటు చేసింది. భారతదేశంలో ప్రస్తుతం 54 పులుల సంరక్షణ కేంద్రాలు ఉన్నాయి. మధ్యప్రదేశ్ 'టైగర్ స్టేట్' గా ప్రసిద్ధి చెందింది, అక్కడ తొమ్మిది టైగర్ రిజర్వ్‌లు ఉన్నాయి అన్నారు. పాఠశాల వయసు ప్రిన్సిపల్ పీర్ భాష మాట్లాడుతూ ప్రపంచంలోనే 12 పెద్ద జీవవైవిధ్య ప్రాంతాలలో మనదేశం ఒకటి. సుమారు 45 వేల వృక్ష జాతులు, దాదాపు 75 వేల అరుదైన జంతుజాతులు ఉండేవి. కానీ నేడు ఆ విస్తారమైన జీవ సంపదలో 16 శాతానికిపైగా ప్రమాదంలో ఉంది. వాటిలో చాలా జాతులు అంతరించిపోయే దశలో ఉన్నాయి. గత కొన్ని దశాబ్దాలలో 50 శాతానికి పైగా అరణ్యాలు తగ్గిపోయాయి. విస్తారంగా




ఉన్న పచ్చికబయళ్లు మన జీవనశైలితో రూపుమాపుతున్నారు. సముద్రతీరాలను అతలాకుతలం చేస్తున్నారు. ఇవన్నీ చాలవన్నట్లు అడవుల్ని నరికి వ్యాపారం చేసి జీవవైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నారు. ఒకవైపు ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో 33 శాతం అడవులు ఉండాలనీ, అప్పుడే పర్యావరణం సమతుల్యంగా ఉంటుందని శాస్త్రవేత్తలు చెబుతుంటే, కేవలం 10 శాతం పచ్చదనం కూడా ప్రస్తుతం మిగలనివ్వకుండా చేస్తున్నారు. భారతదేశంలో అటవీ విస్తీర్ణం 18 శాతం మాత్రమే ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. నేడు మన దేశంలో ఏటా 18,200 చెదరపు కి.మీ.ల అటవీ భూమిని కోల్పోతున్నట్లు అంచనా. నేడు మన దేశంలో ఆరు కోట్ల 69 లక్షల హెక్టార్ల భూమి అటవీ ప్రాంతం కింద ఉన్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ప్రపంచ జనాభాలో 17 శాతం భారతదేశంలో ఉండగా, ప్రపంచ అడవుల్లో కేవలం ఒక్క శాతం మాత్రమే ఉంది. మన జీవనశైలిని మార్పు చేసుకుని, రసాయనాల్ని అరికట్టి భూతాపాన్ని తగ్గించుకుంటేనే మేలని ఇప్పటికైనా గుర్తించాలి. పులుల్ని వేటగాళ్ల నుండి, అక్రమ రవాణాల నుండి, వాటి ఆవాసాల నష్టం నుండి వాటి సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా, విస్తతమైన ప్రయత్నాలు సాగాలని ఆశిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌనిక, రమణయ్య, సర్వయ్య, అసిబా భాను, సుకన్య, శ్రీకళా రెడ్డి, డిప్యూటీ రేంజర్ ఆఫీసర్ హైమావతి, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ రామకృష్ణ, సెక్షన్ ఆఫీసర్ నాగేంద్ర, ఎఫ్ బి ఓ ప్రతాప్, బలరాముడు, శ్రీనివాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య



## తెర్నేకల్లు గ్రామంలో రైతుల...
# శిక్షణా కార్యక్రమం

**దేవనకొండ జూలై 29 సూర్య న్యూస్:** మండల పరిధిలోని తెర్నేకల్లు గ్రామం నందు రైతు శిక్షణా కార్యక్రమం మంగళవారం మండల వ్యవసాయ అధికారి బి ఉషారాణి



ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి (డిఆర్ సి) జిల్లా వనరుల కేంద్రం నుండి ఏడిఏ వేదమణి రాగా వారు పలు పంటల గురించి రైతులకు వివరించారు. పత్తి పంటలో మొదటి దశలో ఎకరాకు 10 కేజీల యూరియా మాత్రమే వెయ్యవలెను యూరియా ఎక్కువగా వాడితే రసం పీల్చే పురుగు మరియు దోమ ఎక్కువగా వస్తుందని రసం పీల్చే పురుగుల నివారణకు విత్తన శుద్ధికి కిలో విత్తనానికి (9 ఎంఎల్) ఇమిడా క్లోరోఫిడ్ విత్తనశుద్ధి చేయాలని అలాగే ఒక ఎకరాకి 20 పసుపు రంగు జిగురు పట్టల మొక్కకు అడుగు పైన భాగం పెట్టుకోవాలని అన్నారు. పంట మొదట 60 రోజులు నియోనికోటినాయిడ్ పురుగుమందు లు ఎసిట మప్రిడ్ లేదా వేప నూనె పిచికారి చేయాలన్నారు. అలాగే వేరుశనగ విత్తిన 40 రోజులకు ఎకరాకు 200 కేజీల జిప్సం వేయాలని దీనివల్ల ఊడలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ ఏఈఓ.లు అబ్దుల్ సలాం, మల్లికార్జున, షబానా మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్లతో సీఐ చాంద్ భాషా భేటీ

**పులివెందుల టౌన్ జూలై 29 సూర్య న్యూస్:** జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఉత్తర్వుల మేరకు, పులివెందుల డీఎస్పీ మురళి నాయక్ ఆదేశాలతో పులివెందుల టౌన్ లోని బ్యాంకు



మేనేజర్లతో పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ చాంద్ భాషా సమావేశం నిర్వహించారు. సందర్భంగా బ్యాంకు దొంగతనాలు గాని, ఏటీఎం దొంగతనాలు గాని జరగకుండా ముందస్తు తీసుకునే జాగ్రత్తలు గురించి బ్యాంకు మేనేజర్లకు తెలియజేశారు. బ్యాంకు వద్ద సెక్యూరిటీని ప్రతిష్టంగా ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల ఏర్పాటు వాటి పనితీరుపై ప్రతిరోజు బ్యాంకు మేనేజర్లు పర్యవేక్షిస్తూ ఉండాలని తెలిపారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు బ్యాంకు వద్ద సంచరిస్తున్నట్లు అగుపించిన ఏదైనా అనుకోని సంఘటన ఎదురయ్యే సూచనలు కనిపించిన వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం అందజేయాలని తెలిపారు.

## బిజేపి తీర్థం పుచ్చుకున్న దేశయ్ గురురాజరావ్

**నందవరం మండలం నుండి బిజేపి లోకి 200మంది చేరిక**

**నందవరం జులై 29 సూర్య న్యూస్:** నందవరం దేశాయ్ నెట్వర్క్ అధినేత దేశయ్ గురురాజరావ్ మంగళవారం కర్నూల్ లో రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ సమక్షంలో





భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ ఆధ్వర్యంలో దేశాయ్ గురురాజ్ , మాజీ సర్పంచ్ రామన్న గౌడ్,తో గురురాజరావ్ తన సహచరులు సుమారు 200 మందితో బిజెపి పార్టీ చేరారు. వారికి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ శాలువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందించెందుకు. భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పతకాలకు ఆకర్షితులై ,ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి పార్టీ అవలంభించే క్రమశిక్షణకు విధేయుడై స్వచ్ఛందంగా బిజెపి పార్టీ లో చేరడం జరిగింది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, దేశాయ్ యూత్ సభ్యులు మరియు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు శాపంగా మారిన
# నాగసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్..!

**నంద్యాల జులై 29సూర్య న్యూస్ :** నాగసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ రేకుల షెడ్డులో చి విద్యార్థులకు విద్యాబోధన...!స్కూల్ ప్లే గ్రౌండ్ ఎక్కడ...? నంద్యాల పట్టణం






వైయస్సార్ నగర్ లో ఉన్నటువంటి శ్రీ నాగసాయి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వాకం తల్లిదండ్రుల వద్ద వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థులకు ప్లే గ్రౌండ్లో లేకుండా బిల్డింగ్ లేకుండా రేకుల షెడ్డులో విద్యార్థులకు విద్య బోధన అందిస్తు న్న నాగసాయి ఇంగ్లీష్ మీడియం యజమాన్యం పై చర్యలు శూన్యం విద్యార్థులు ఆడుకోవడానికి కనీసం ప్లే గ్రౌండ్స్ కూడా లేని ఇటువంటి స్కూళ్లకు విద్యాశాఖ అధికారులు ఏ విధంగా అనుమతులు ఇచ్చారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు ఎన్నిసార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటూ వెళ్తున్నారే తప్ప ముక్కుపచ్చలారనివిద్యార్థులకు కనీస సదుపాయాలు కూడా కల్పించకుండా ఉన్న నాగసాయి ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్, స్కూల్ పై ఎందుకు చర్యలకు ఉపక్రమించడం లేదో అర్థం కావడం స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు ఇకనైనా అధికారులు మేల్కొని విద్యార్థులకుకనీస సదుపాయాలను కూడా కల్పించలేని రేకుల షెడ్డు నాగసాయి ఇంగ్లీష్ మీడియం వంటి స్కూల్ పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## నాగపంచమి సందర్బంగా ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి జులై 29 సూర్య న్యూస్:** మండలం లోని పుదిపట్ల లో వెలసివున్న స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయం నాగ పంచమి సందర్భంగా వైష్ణవి దేవి అభయాంజనేయ స్వామి నాగభైరవ




స్వాములకు ఉదయమే పంచామృత అభిషేకాలు అనంతరం విశేషంగా కుజదోష పరిహారాలు జరిగాయి ఆలయ అర్చకురాలు శ్రావణి అమ్మవారిని రంగురంగు పూలతో అలంకరించారు చౌడేపల్లి పుంగనూరు పలమనేరు చుట్టుపక్కల గ్రామ ప్రజలే కాకుండా కర్ణాటక, తమిళనాడు నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఉభయదారులుగా పలమనేరు మండలం ఏడూరు గ్రామానికి చెందిన వెంకట రమణారెడ్డి ధర్మపత్ని సుభద్ర వ్యవహరించారు.

# అర్హులైన వీఆర్వోలను రెగ్యులరైజేషన్ చేయండి

**VRO -2 సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ నాయుడు**

**కర్నూలు( కలెక్టరేట్) జులై29సూర్య న్యూస్:** ఉమ్మడి జిల్లాలో గ్రేడ్ -2 గ్రామ రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారి శివరాముడు ను మంగళవారం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటరమణ జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ నాయుడు, ట్రెజరర్ దర్గా కుమారులు కలసారు. ముందుగా పరిపాలన అధికారి శివరామకృష్ణ కు పుష్ప గుచ్ఛం ఇవ్వటం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటికీ చాలామంది విఆర్వోలు రెగ్యులేషన్ లేక చాలిచాలని జీతాలతో సతమతమవుతూ కుటుంబ పోషణ భారమై తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రస్తుతం 15,000 జీతంతో కుటుంబాన్ని పోషించడం భారంగా మారిందన్నారు అయితే ప్రభుత్వం షరతులతో కూడిన నిబంధన ప్రకారం ఒక సంవత్సరం పాటు గడువు



ఇస్తూ సీసీఎల్ వారు సర్వే ట్రైనింగ్ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 15 మంది వీఆర్వోలు ఉత్తీర్ణత సాధించారని వీరికి రెగ్యులరేషన్ చేసి పే స్కేల్ అమలు అయ్యేలా చూడాలని అలాగే గతంలో తాత్కాలిక నిబంధన ప్రకారం 21 మంది వీఆర్వోలకు షరతులతో కూడిన రెగ్యులేషన్ చేయడమైనదని అయితే వారికి కూడా పూర్తిస్థాయిలో రెగ్యులేషన్ చేసి పే స్కేలు అందేలా చూడాలని ఏవో కి విన్నవించడం జరిగింది. అయితే స్పందించిన పరిపాలన అధికారి తక్షణ కర్తవ్యంగా నియమ నిబంధనలు ప్రకారం ఉత్తీర్ణత పొంది అర్హులైన వీఆర్వోలను రెగ్యులేషన్ చేసి వారికి అందాల్సిన ప్రభుత్వ పే స్కేల్ అందించడం జరుగుతుందని హామీ ఇవ్వడంతో పరిపాలన అధికారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దూదేకుల కార్పొరేషన్ ఏర్పాటు
# హర్షనీయం

**- టిడిపి బూత్ కన్వీనర్ బేల్దార్ హుస్సేన్ పీరా**

**హొళగుంద జూలై 29 సూర్య న్యూస్:** నూర్ బాషా దూదేకుల సంక్షేమం కోసం ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు నిర్ణయంపై టిడిపి బూత్ కన్వీనర్ బేల్దార్ హుస్సేన్ పీరా హర్షం



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వెనకబడిన దూదేకుల సామాజిక వర్గానికి న్యాయం చేయడం కోసం ప్రత్యేకంగా ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు నిర్ణయించడం రాష్ట్రంలోనీ దూదేకుల కులస్తులకు పూర్తి స్థాయిలో న్యాయం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం మా కులస్తులకు తీపి కబురు లాంటిదన్నారు. టీడీపీ ప్రభుత్వానికి రాష్టంలోనీ 18లక్షల దూదేకుల కులస్తులు అండగా ఉన్నందుకు చంద్రబాబు రుణం తీర్చుకున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## స్మశానం ఆక్రమణకు గురికాకుండా
# తొందరగా కొలతలు వెయ్యండి

**జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు**

**నందికొట్కూరు జూలై 29 సూర్య న్యూస్:** స్మశానం ఆక్రమణకు గురికాకుండా తొందరగా కొలతలు వేసి న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్




లింగాల నాగరాజు అధికారులను డిమాం డ్ చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ చాలా రోజుల నుండి నంద్యాల జిల్లా పాములపాడు మండలం ఎర్రగుడూరు గ్రామంలో 602.603 సర్వే నంబర్లలో ఉన్న దళితుల స్మశాన వాటికను కొంతమంది వ్యక్తులు అక్ర మంగా దౌర్జన్యంగా ఆక్రమించుకుంటు ఇల్లు కట్టుకుంటున్నారని ఈ విషయాలపై పిజిఆర్ఎస్ లో మరియు జిల్లా అధికారులకు తెలియజేసిన పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. అదే మాదిరిగా 403 సర్వే నంబర్లలో ఏరాసు అయ్యప రెడ్డి కాలనీకి ఇవ్వంగా మిగిలిన స్థలం చూపాలని అధికారులను డిమాండ్ చేశారు. తొందరగా కొలతలు వేసి స్మశాన వాటికను ఆక్రమణకు గురికాకుండా చేయాలని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ దళితులు పుల్లయ్య, రాజన్న, నాగన్న, నిసు పుల్లయ్య, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గండి ఉత్సవాలకు వైయస్ జగన్ కు ఆహ్వానం

**గండి ఆలయ పాలక మండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ**

**వేంపల్లె జూలై 29 సూర్య న్యూస్ :** రాయలసీమ లోనే ప్రసిద్ధి చెందిన గండిక్షేత్రంలో శ్రావణమాస మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో గండి



క్షేత్రంలో జరుగు శ్రావణమాస ఉత్సవాలకు మంగళవారం తాడేపల్లిగూడెం లోని క్యాంప్ ఆఫీస్ లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి శ్రావణ మాస ఉత్సవాలకు గండిక్షేత్రంకు రావలసినదిగా ఆహ్వానించినట్లు గండి ఆలయ పాలకమండలి చైర్మన్ కావలి కృష్ణ తేజ , ఆలయ ఉప ప్రధాన అర్చకులు రాజా స్వామి లు తెలిపారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు చైర్మన్ కావలి కృష్ణ తేజ తెలిపారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని ఆహ్వానించిన వారిలో పాలకమండలి సభ్యులు బిందుసాగర్, మధు, బ్రహ్మానంద రెడ్డి, కొండారెడ్డి, శ్రీనివాసుల రెడ్డి ఉన్నారు.

## గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను
# శుభ్రం చేయించండి

**టిడిపి నాయకులకు విన్నవించుకున్న డాక్టర్ నరేష్**


**గండేపల్లి జులై 29సూర్య న్యూస్:** గండేపల్లి గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ, గ్రామ టిడిపి నాయకులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. ఈ



సందర్భంగా రామకృష్ణ కు, నాయకులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నరేష్ హాస్పటల్ కు ఓపి బాగా పెరిగిందని హాస్పిటల్ కి జనం బాగా వస్తున్నారని, సరిపడే మందులు ఇంజక్షన్లు వస్తున్నాయని తెలియజేశారు. ప్రహరీ లేకపోవటం వలన రాత్రిపూట అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాగే తుప్పలు బాగా పెరగడం వల్ల పాములు రావడానికి అవకాశం ఉందని, వర్షం పడినప్పుడు రోడ్డు లేకపోవడం వలన రోగులు లోపలికి రావడానికి నానా అవస్థలు పడుతున్నారని నాయకుల దృష్టికి తీసుకొచ్చారు. ఫోన్లో ఎండిఓ ని అలాగే ఏపీఓ ని సంప్రదించి తుప్పలు తొలగించడానికి పురమాయించడం జరిగింది. మొదటిగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా అవసరమైన గ్రావెల్ ను వెంపాటి సతీష్ పోయిస్తానని హామీ ఇచ్చారు. ప్రహరీ నిర్మించడానికి అవసరమైన నిధులను మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూని అడుగుతానన్నారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాజీ చైర్మన్ పోతుల బుల్లి దొర, వెంపాటి రాజు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, మాచిన బాబురావు, పసుమర్తి సుబ్రహ్మణ్యం,ఏక పరదేశి నాయుడు,పెనుగాడి నాగరాజు కొమ్ముకూరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మండల భవన కార్మికులు...
# తహాశీల్దార్‌కు వినతి పత్రం

**ప్రొద్దుటూరు జులై 29 సూర్య న్యూస్:** మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ది. నెం. 2829,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో భవన నిర్మాణ సంక్షేమ చట్టం 1996 ను 2006 సంవత్సరం



నుండి మన రాష్ట్రంలో అమలులోకి తెచ్చి గత ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికులకు 12 రకాల సౌకర్యాలు కల్పించి లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా క్లైములు పరిష్కారం చేసి కార్మికుల జీవితాలలో వెలుగులు నింపారని తెలిపారు. 2019 సంవత్సరంలో జగన్ ప్రభుత్వ హయాములో సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ జీవో నెం: 1214 ను ప్రవేశపెట్టి కార్మికులకు అన్యాయంగా నిధులు ప్రభుత్వ అవసరాలకు వాడుకొని సుమారు 46 వేల క్లైములకు నిధులు మంజూరు చేయకపోవడం వలన కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఇసుక కొత్త పాలసీ తెచ్చి సరఫరా నిలిపివేయడం వలన 32 మంది కార్మికులు అసులుబాదారు దానికి తోడు ఇసుక రేటు సామాన్యులకు అందుబాటులో లేకపోవడం వలన చేతినిండా పని లేక సంవత్సరాల పాటు కార్మికులు అర్థాకలితో అలమటించారని అన్నారు,కరోనా సమయంలో కార్మికుల బాధలను తెలుసుకున్న కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో సంక్షేమ బోర్డును పునరుద్ధరించి ఆదుకుంటామని ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి, గెలుపొందిన తర్వాత ఇసుక ఉచితంగా ఇవ్వడం పట్ల సంఘం హర్షం తెలియజేస్తూ ఉన్నది. జీవో నెంబర్1214 రద్దుచేసి భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పునరుద్ధరించి పెండింగ్ లో ఉన్న క్లైములకు పరిష్కారం జరిగే విధమైన చర్యలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక పంపి కార్మికులను ఆదుకొనవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు ఏరియా ప్రధాన కార్యదర్శి పూసల చిన్న ఓబన్న (ఏసోబు.) మేస్త్రి,సాంబయ్య,మేస్త్రి వెంకటకృష్ణ,మేస్త్రి ప్రసాద్ రావు,మేస్త్రీ మత్తయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచాన్ని జయించడానికి వైకల్యం అడ్డు కాదు

**దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది**

**పార్వతీపురం జూలై 29 సూర్య న్యూస్ :** వికలాంగత్వం ఉందని బాధపడకుండా మీకున్న టాలెంట్ను నిరూపించుకొని ఈ ప్రపంచాన్ని జయించవచ్చని నమ్మకంతో ముందుకు వెళితే దానికి మన కూటమి ప్రభుత్వం ఎప్పుడు మీ అందరికీ అండగా ఉంటుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం, నెల్లూరు వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల గ్రౌండ్స్ నందు దివ్యాంగుల కోసం పర్పుల్ ఫెయిర్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు ఉన్నారని, వారిలో చాలామంది అనేక రంగాల్లో రాణిస్తున్నారని, వారిని ఆదర్శంగా తీసుకొని మన ప్రాంతంలో ఉన్న దివ్యాంగులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు పకృతి సైతం సహకరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దివ్యాంగుల కోసం ఓ అద్భుతమైన అవకాశం కల్పించిందని,దీన్ని మీరంతా సద్వినియోగం చేసుకోవడం కోసమే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మీ కలలను సాకారం చేసుకోవాలని కోరారు. దివ్యాంగులను







అన్ని విధాల ఆదుకోవడానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎప్పుడూ ముందుంటాయని అన్నారు. ఈ ప్రాంతంలోని దివ్యాగలను ఆదుకోవడానికి మన్యం జిల్లాలో గల పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాలకొండ నియోజకవర్గం ఎమ్మెల్యేలు, మంత్రులు మీకు ఎప్పుడు అండగా ఉంటామన్నారు. మన మన్యం జిల్లాలోని దివ్యాంగులకు ఎటువంటి అవసరం వచ్చినా తక్షణమే పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. మీరంతా ఆత్మ స్థైర్యంతో ముందుకెళ్లి ఉన్నత శిఖరాలను అధిరోహించి పలువురికి ఆదర్శం కావాలని సూచించారు. అనంతరం పలువురు దివ్యంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన వివిధ రకాల పరికరాల స్టాల్స్ నిర్వహణ చేసిన వారికి,సంబంధిత వైద్య సిబ్బంది సేవలను అభినందిస్తూ ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన మెమొంటోలను అందజేశారు. దివ్యాంగుల పట్ల సంబంధిత వైద్య సిబ్బంది చేసిన వైద్య సేవలను అభినందిస్తూ దివ్యాంగులకు ఎప్పుడు అండగా ఉండాలని వారికి మరిన్ని వైద్య సేవలు అందించాలని ఆయన కోరడం విశేషం. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్, డిఆర్డిఏ,దివ్యాంగుల నైపుణ్యాభివృద్ధి పునరావాస మరియు సాధికారత ప్రాంతీయ కేంద్రం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి...
# చంద్రబాబుతోనె సాధ్యం

**ముగతి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు**

**నందవరం జులై 29 సూర్య న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా భావించి సుపరి పాలన అందించడం జరుగుతుం దని ,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు ఈరన్న గౌడ్, ఎల్ఎల్ బోర్డు డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి,అన్నారు. మంగళవారం నందవరం మండలం ముగతి గ్రామంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక నేతలతో కలిసి పాల్గొని ప్రజలతో సమావేశమై కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రతి ఇంటిలో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం, ఉచితగ్యాస్ సిలిండర్ల సబ్సిడీ వర్తించిందన్నారు ప్రతి మహిళా సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు ఆగస్టు 15 తేదీ నుండి ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే హరి యర్స్ తో కలిపి పెంచిన పెన్షన్లు 4000 రూపాయలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన అం దించడం జరుగుతుందన్నారు.మండల కన్వీనర్ ఖాసీం వలి, భార్గవ్ యాదవ్, నరసింహులు, లాయర్ నర్సిరెడ్డి, నరసన్న, దౌలత్, కడుబూరి, తదితరులు పాల్గొన్నారు.



## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

**వేంపల్లె జూలై 29సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునఃప్రారంభిస్తామని, పెండింగ్ లో ఉన్న క్లైములు పరిష్కారం చేస్తామని ఎన్నికల సమయంలో హామి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హామి ఇచ్చినట్లు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్య క్షులు బల్లారపు ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం వేంపల్లి లొ ఆయన మాట్లాడుతూ ఇటీవల సంక్షేమ బోర్డుకు ఛైర్మన్ ను నియమించియున్నారని, అయితే క్లైములు పరిష్కారం ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని తెలిపారు. వెంటనే సంక్షేమ బోర్డుకు పాలకమండలి ని ఏర్పాటు చేసి బోర్డు పూర్తి స్థాయిలో పని చేసేటట్లు చూడాలని, పెండింగ్ లో ఉన్న క్లైములను పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు. బోర్డుకు తగు యంత్రాంగం సమకూర్చి పటిష్టం చేయాలని కోరుతూ వేంపల్లి భవన నిర్మాణ కార్మికులందరు కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఉత్తరాల ద్వారా పోస్టు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.




### జొన్నాడలో చైర్మన్లు, డైరెక్టర్లకు...
# అభినందన సత్కారం

**ఆలమూరు జూలై 29 సూర్య న్యూస్:** మండలంలోని జొన్నాడ ఎస్సీ కాలనీలో పలువురు చైర్మన్లుకు, డైరెక్టర్లకు మంగళవారం స్థానిక ఎఫ్ఎల్సిఎస్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఇందులో స్థానిక సొసైటీ చైర్మన్ మేడపాటి రామారెడ్డి, శివాలయం ట్రస్ట్ చైర్మన్ దమ్ము సత్యనారాయణ, ఏఎంసీ డైరెక్టర్లు నామాల సూరిబాబు, చింతలపూడి శ్రీనివాస్, సొసైటీ డైరెక్టర్లు రేలంగి కొండయ్య, యాళ్ళ చంద్రశేఖర్ లకు పెద్ద ఎత్తున ఎస్సీ నాయకులు హాజరై పూలమాలలు వేసి దుస్సాలువాలు కప్పి అభినందించి సన్మానించారు. అలాగే రైతుల అభ్యున్నతికి ఆలయాల పటిష్టతకు ఆయా చైర్మన్లు, డైరెక్టర్లు కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చైర్మన్లు, డైరెక్టర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మా మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము కాకుండా చూసుకుంటామని అన్నారు. అలాగే మాకు ఈ పదవులు రావడానికి విశేషమైన కృషి చేసిన కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, జనసేన నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు వారంతా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తాడి శ్రీనివాసరెడ్డి(బట్టి శ్రీను), గొడవర్తి దుర్గాప్రసాద్(బాబి), అయినవిల్లి సత్తిబాబు గౌడ్, భావన శ్రీనివాస్, మల్లిడి సూర్యనారాయణ రెడ్డి,ఎఫ్ఎల్సిఎస్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు
# మురళి గౌడ కే.సి జన్మదిన వేడుకలు

**చిలమత్తూరు జులై 29 సూర్య న్యూస్ :** కర్ణాటకపవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం అధ్యక్షులు మురళి గౌడ కె. సీ. జన్మదిన వేడుకలు ఆయన అభిమానులు పవన్



అభిమానులు సమక్షంలో మంగళవారం ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ 2014 జనసేన పార్టీ స్థాపించినప్పటి నుంచి పవన్ కళ్యాణ్ అడుగు జాడల్లో నడుస్తూ 2016 లో పవన్ కళ్యాణ్ పేరు మీద ఒక కర్ణాటకలో అసోసియేషన్ ప్రారంభించి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు, డొనేషన్స్, మెగా అభిమానులకు సప్పోర్ట్ గా ఉంటూ సోషల్ మీడియాలో ఎవరికీ లెక్కచేయకుండా పనిచేస్తూ ప్రజలకు ఏ ఇబ్బంది వచ్చిన నేను ఉన్నానంటూ భరోసా ఇవ్వడం. అనేక ప్రాంతాలలో అఖిల కర్ణాటక పవన్ కళ్యాణ్ ఫ్యాన్సీకి సప్పోర్ట్ చేస్తూ పవన్ కళ్యాణ్ పైన జనసేన నాయకుల పైన ఎవరే విమర్శించిన నేనున్నానని అభిమానులు కు కర్ణాటక తరపునింకా మాట్లాడిన వ్యక్తి కర్ణాటకలో ఎవరికీ భయపడకుండా పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను ముందుకు నడిపించే వ్యక్తి నా ప్రాణం ఉన్నంతవరకు పవన్ కళ్యాణ్ వెంట నడుస్తా అని చెప్పిన వ్యక్తి కర్ణాటక పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం సంస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు మురళి గౌడ కే.సి అని అయన అభిమానులు జన్మదిన వేడుకలు లో భాగంగా కొనియాడారు.

### ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ సహకారంతో....
# ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ

**లబ్ధిదారులకు అందజేసిన జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్**

**అరకు /అల్లూరి జూలై 29 సూర్య న్యూస్:** జిల్లా లోని హుకుంపేట మండలం తీగలవలస పంచాయతీ బిర్జాపల్లి గ్రామంలో ఆదివాసీ వెల్ఫేర్ ఫౌండేషన్ వారు ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమం కు జాయింట్ కలెక్టర్ మరియు ఇన్చార్జి పి ఓ అయినటువంటి అభిషేక్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయా గ్రామాల గిరిజనులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా పిఓ అభిషేక్ గౌడ్ చేతులు మీదుగా న్యూ లైఫ్ సూయింగ్ ద్వారా టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇన్ ఛార్జ్ పిఓ అభిషేక్ గౌడ్ మాట్లాడుతూ ఇంతా మంచి కార్యక్రమంకు నన్ను ఆహ్వానించిన ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ వారికి మరియు గ్రామస్తులకు ముందుగా ధన్యవాదాలు తెలుపుతూ నేడు ఈ గ్రామంలో ఈ ఫౌండేషన్ ద్వారా మహిళలకు ఉచిత కుట్టు మిషన్ ఇవ్వడం చాలా ఆనందకరమైన విషయం అని, వీటిని సద్వినియోగం చేసుకొని మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటూ ప్రభుత్వం నుండి కూడా ఈ శిక్షణ పొందిన వారికి రుణాలు అందేలా చేయడం ఖాయమని ముఖ్యంగా ఈ ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ చేసే ప్రతి కార్యక్రమాలకు ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. అలాగే ఈ కార్యక్రమంలో



లబ్ధిదారులు అయినటువంటి మహిళలు మాట్లాడుతూ గతంలో మేము శిక్షణ తీసుకున్నా అనంతరం ఒక మహిళ మీకు కుట్టుమిషన్లు ఇస్తానని మా దగ్గర కొంత డబ్బులు వసూలు చేసి అనంతరం మాకు ఇవ్వకుండా మోసం చేయడంతో చాలా కృంగిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏమి చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నప్పుడు ఆ సమయంలో ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అలెగ్జాండర్ వర్యులకు మేము ఇలా మోసపోయామని తెలియజేయగానే నా వంతు నేను సహాయం చేస్తానని ఆనాడు మాట ఇచ్చి ఈరోజు శిక్షణ పొందిన 26 మందికి రూపాయి డబ్బులు తీసుకోకుండా ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేసిన ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని, తప్పకుండా ఆయన మా ఎదుగుదలకు సహాయం చేసినందుకుగాను ఆయనకు ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చేసిన సహాయం వొమ్ము చేయకుండా మేమంతా ఆర్థికంగా ఎదిగి మా కుటుంబాలను చక్కగా చూసుకుంటూ మా పిల్లలను చక్కగా చదివించుకుంటామని తెలుపుతూ, అలాగే రాబోయే రోజుల్లో ఈ ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అలెగ్జాండర్ విజయవంతంగా చేయాలని కోరుకుంటున్నామన్నారు. ఏది ఏమైనప్పటికీ ఏజెన్సీ ప్రాంతంలో ఇంత అధిక మొత్తంలో ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయడం ఇదే మొదటిసారి కావడంతో నిజంగా ఈ కార్యక్రమం మహెూన్నతమైన కార్యక్రమం అని పలువురు ట్రైబల్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అలెగ్జాండర్ మరియు వారి కుటుంబీకులకు స్థానిక ప్రజలం దరూ అభినందనలు తెలియజేస్తూ ప్రశంసలు కురిపించారు. ఈ మహెూన్నతమైన కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ కామేశ్వరరావు పాస్టర్లు ఎలీషా, మోసే, మత్స్యరాజు మరియు స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### యాజమాన్య పద్ధతులతో...
# అధిక దిగుబడులు

**రుద్రవరం జూలై 29 సూర్య న్యూస్:** వ్యవసాయంలో రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులను సాధించవచ్చని వ్యవసాయ అధికారి సుమతి అన్నారు. మండలంలోని చిత్రేనిపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో వ్యవసాయ రైతులతో గ్రామసభ నిర్వహించారు. అనంతరం వ్యవసాయ అధికారి సుమతి మాట్లాడుతూ ప్రస్తుతం వరి సాగు లో రైతులు నిమగ్నమయ్యారని అన్నారు. రైతులు నాట్లు వేసే ముందుగా జింకు లోప నివారణకు ఒక ఎకరాకు జింకు సల్ఫేట్ 20 కేజీలు వేసుకోవాలని తెలిపారు. నారు మడులలో యాజమాన్య పద్ధతులను పాటిస్తూ నాట్లు వేసుకోవాలని సూచించారు. వ్యవసాయ రైతులకు యూరియా కొరత లేకుండా చూస్తామన్నారు. కార్యక్రమంలో విస్తరణ అధికారులు రాజు, తబస్సుం గ్రామ అసిస్టెంట్ సాల్మన్ గ్రామ పెద్దలు గూండా బాల నరసయ్య, మాధవ్ గ్రామస్తులు పాల్గొన్నారు.






## వాడపల్లి దేవస్థానం చైర్మన్ గా ముదునూరి వెంకటరాజే

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు ఆధ్వర్యంలో ఆయనే ప్రమాణ స్వీకారం కారుటూరి**

**ఆత్రేయపురం జూలై 29 సూర్య న్యూస్ :** వాడపల్లి దేవస్థానానికి ఆత్రేయపురం గ్రామం ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) వాడపల్లి దేవస్థానం చైర్మన్ గా ఎట్టి పరిస్థితిలో ప్రమాణ స్వీకారం చేస్తారని వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ నీటి డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ కరటూరి నరసింహారావు అన్నా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పేపర్లలో వచ్చిన కథనాలు అవాస్తవం అన్నారు.మాలో మాకు గొడవలు పెట్టడానికి అలా రాయడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ అధిష్టానం తీసుకుంట నిర్ణయాలకు ఎప్పుడూ కట్టుబడి ఉన్నామన్నారు. అలాగే పార్టీ అధిష్టానం పూర్తిస్థాయిలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,ఆమీ ఇవ్వడం జరిగిందన్నారు.ఆయన ఆధ్వర్యంలోనే ముదునూరి వెంకటరాజు ప్రమాణ స్వీకారం చేస్తారని పేర్కొన్నారు. ఎలాంటి వార్త కథనాలు ఎవరు నమ్మొద్దని, ఎవరు పోటీ పడలేదని, కరటూరి తేల్చి చెప్పారు.





## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

**ఎస్ ఐ.మధుసూదన్**

**ప్యాపిలి జులై 29 సూర్య న్యూస్ :** సైబర్ నేరాలపై విద్యార్థులు అవ గాహన కలిగి ఉండాలని ప్యాపిలి ఎస్ఐ. మధుసూదన్ అన్నారు. ప్యాపిలి మండలంలోని పోదొడ్డి గ్రామం జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు మంగ ళవారం పలు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వ హించారు.ఈ సందర్భంగా ఎస్ఐ. మధుసూదన్ తన సిబ్బందితో కలిసి విద్యార్థులతో ప్రత్యక్షంగా మమేకమై ముఖ్యమైన సామాజిక అంశాలపై చర్చించారు.డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే ముప్పులు, బాల్యవివాహాల అనర్ధాలు, ఈవ్‌టీజింగ్ నివారణ, రోడ్డు భద్రత నియమాలు, సైబర్ మోసాలు మరియు ఫోక్సోచట్టం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, అదనంగా అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100, 108, 1930 వంటి హెల్ప్‌లైన్ నంబర్ల వినియోగం గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### రాత్రి వేళ గస్తీ పటిష్టంలాడ్జిలలో
# ఆకస్మిక తనిఖీలు

**కర్నూలు జులై 29 సూర్య న్యూస్ :** రాత్రి గస్తీని పటిష్టం చేసి నేరాల నియంత్రణకు కృషి చేయాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూలు పోలీసులు రాత్రి వేళల్లో గస్తీ ని పటిష్టం చేశారు.అర్ధరాత్రి దాటిన తర్వాత లాడ్జిలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.లాడ్జిలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అనుమానం వ్యక్త పరిచిన వారి వివరాలను ఆరా తీశారు. లాడ్జిలలో రాత్రి బస చేసే వ్యక్తుల గుర్తింపు కార్డులు తీసుకొని వివరాలు నమోదు చేయాలన్నారు. పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని లాడ్జీల యజమానులు పోలీసులకు సహకరించాలని సూచించారు. రాత్రి వేళల్లో ఎటువంటి నేరాలు జరగకుండా రాత్రి గస్తీని పటిష్ట చేశారు.





# సిబ్బంది లేక వెల వెల బోయిన సచివాలయం

**హిందూపురం జూలై 29 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతోగత వైసిపి ప్రభుత్వం లో వార్డ్, గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చిఇంది. అయితే సిబ్బంది లేక సచివాలయంమంగళవారం వెల వెల పోయింది. గతంలో తగినంత సిబ్బందిని నియమించి ప్రజలకు సేవ చేశారు, అయితే ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వంలో సచి వాలయవ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని ఆరోపణలు వినపడుతున్నాయి, హిందూపురం పట్టణంలో ఇటీవల కొన్ని సచివాలయాల్లో సిబ్బంది కొరత ఉండగా మరి కొన్ని సచివాలయాల్లో సిబ్బంది అందుబాటులోలేకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అందాలంటే సచివాలయాల ద్వారానే లబ్ధి పొందాల్సి ఉంటుంది,అయితే అందుకు భిన్నంగా పట్టణంలోని29 వార్డ్ సచివాలయంలో కొన్ని రోజులుగా సిబ్బంది లేకపోవడంతో ప్రజల నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,రోజు సచివాలయానికి తలుపులు తీస్తారు అయితే అ క్కడ ఒక్క అధికారి కూడా లేకపోవడంతో కుర్చీలన్నీ ఖాళీగా దర్శనమిస్తున్నాయి,రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ ఆదాయ ధ్రువీకరణ పత్రాలు స తోపాటు తల్లికి వందనం పథకం చెక్ చేసుకోవడానికి ప్రజలు వస్తుంటారు,అయితే అక్కడ అధికారులు లేకపోవడంతో ప్రజలు నిరుత్సాహంతో వెను తిరుగుతున్నారు , దీంతో ప్రభుత్వ పథకాల పొందులేకపో తున్నారని పలువురు ఆరోపిస్తున్నా రు 29 వ వార్డ్ సచివాలయానికి సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పలుమార్లు మున్సిపల్ కమిషనర్ కు చెప్పినప్పటికీ ప్రయోజనం లేకపోయిందని వార్డ్ కౌన్సిలర్ రోషన్ అలీ పేర్కొన్నారు, సంక్షేమ పథకాలు లబ్ధి పొందడానికి సచివాలయాలు ఎంతో కీలకమని అలాంటి సచివాలయంలో సిబ్బంది లేకపోవడంతో ప్రజలు ఇబ్బం దులు పడుతున్నారని తెలిపారు , ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సిబ్బందిని నియమించాలని వార్డ్ ప్రజలు కోరుతున్నారు.



సూర్య



# మానవ అక్రమ రవాణాతో అనర్థాలు

## అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

**హిందూపురం జూలై 29 సూర్య న్యూస్** సమాజం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ సూచించారు. అప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. మంగళవారం హిందూపురం రూరల్ మండల పరిధిలోని పూలకుంట ఐసిడిఎస్ కార్యాలయంలో మానవ అక్రమ రవాణా పై సిడిపిఓ వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు.




మానవ రవాణా వల్ల అనేక అనర్థాలుచోటుచేసుకుంటాయన్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలను అక్రమ రవాణా చేసి వివిధ రకాల వ్యాపకాలకు వాడుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల అనేక విధాలుగా సమాజానికి విఘాతం చోటు చేసుకుంటుందని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం కూడా మానవ అక్రమ రవాణాకు ఒక కారణంగా చెప్పారు. పిల్లల ప్రవర్తన పై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. వివిధ రకాలుగా మాదకద్రవ్యాలను ఉపయోగించి అనారోగ్యాలకు గురవుతూ చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారని పేర్కొన్నారు. అవసరమైన మేరకు మాత్రమే సెల్ ఫోన్లను ఉపయోగించాలన్నారు. చిన్నపిల్లలు అక్రమంగా ఎత్తుకెళ్లి బిక్షగాళ్లుగా తయారు చేయడం, అసాంఘిక కార్యకలాపాలకువాడుకోవడం, చిన్నారులపై ఆ సహజ రీతిలోప్రయోగాలునిర్వహించడం జరుగుతున్నాయన్నారు. మహిళలు వీటి పట్ల అవగాహన పెంచుకుని ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సమాజంలో ఎక్కడైనా చెడు కార్యకలాపాలు జరుగుతుంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోతే నేరుగా న్యాయస్థానంలో ఫిర్యాదు చేయవచ్చని జిల్లా జడ్జి మహిళలకు సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజం పట్ల బాధ్యతగా మెలిగి నవ సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో న్యాయవాదులు కళావతి, సంతోషికుమారి, రవిచంద్ర, మురళి తో పాటు అంగన్వాడి సూపర్ వైజర్లు శాంతి ,అనిత జయమ్మ, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేసిన డిఈఓ

**చౌడేపల్లి జూలై 29 సూర్య న్యూస్ :** మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను అకస్మికంగా చిత్తూరు జిల్లా విద్యాశాఖ అధికారిణి వరలక్ష్మి సందర్శించారు.



మద్యాహ్న బోజనము నాణ్యత పరిశీలించారు. అలాగే విధ్యార్థులతో కలసి బోజనం చేశారు. అంతే కాకుండా నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. అంతే కాకుండా ఇంకో సారి తనిఖీ చేసే సమయానికి కట్టెల పొయ్యి పైన వంటచేయకుండా గ్యాస్ పొయ్యిని వాడాలని, అనంతరం రికార్డులను తనిఖీ చేశారు.ఆవిడ వెంట మండల విద్యాశాఖ అధికారిణి తిరుమల, ప్రధానోపాధ్యాయులు నాగరాజ రెడ్డి, సి. ఆర్. పి లు సుబ్రహ్మణ్యం, రంజీత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మీ ఆరోపణలన్నీ అవాస్తవాలే

## మండలపార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి

## చట్టం నుంచి తప్పించుకోలేరు -ఆర్ వి రమణా రెడ్డి

## అవి మీకే చెల్లును - మండల క్లస్టర్ ఇంచార్జికొట్టే శివకుమార్

**చిన్నగొట్టిగల్లు జూలై 29 సూర్య న్యూస్:** వైస్సార్సీపీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అన్ని అవాస్తావాలేనని టిడిపి మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళి తేల్చి చెప్పారు.



మంగళవారం పార్టీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ మురళీ ఆధ్వర్యంలో కూటమి శ్రేణులు ప్రెస్ మీట్ ను నిర్వహించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ మురళి మాట్లాడుతూ టీడీపీ కార్యకర్త బాలిరెడ్డి భరత్ రెడ్డిపై దాడి చేయించింది సహదేవ రెడ్డేనని అన్నారు ,భాకరాపేటలో సాకిరి భూపాల్ మామిడి చెట్లు నరికివేశారని ఆయన ఆరోపించడంలో నిజం లేదన్నారు.ఇతరుల భూములను ఆక్రమించి చెట్లు నాటితే, రైతులే కూల్చేశారు వెల్లడించారు.మారసానివారి పల్లెలో పురుషోత్తం రెడ్డి చింతచెట్టు నరికేసారన్నారు. అది జయమ్మ భూమిలో ఉన్న చెట్టును రెవెన్యూ అనుమతులతో, కోర్టు ఉత్తర్వులు మేరకు తొలగించారన్నారు.వైసీపీ నాయకులు పురుషోత్తం రెడ్డి, అతని కుటుంబ సభ్యులపై విచక్షణా రహితంగా దాడికి పాల్పడుతూ అతని మొబైల్, బంగారం, పనిముట్లు దోచుకెళ్లారన్నారు.దీన్ దార్లపల్లి పంచాయతీలో దొనకొండ సుబ్రమణ్యం పై దాడి చేశారని సహదేవ రెడ్డి పచ్చ మీడియాలో పిచ్చి రాతలు రాయించారన్నారు.మీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దారి కోసం కొక్కింటి శంకరయ్య పై దాడి చేసింది ఎవరు?మీరు కాదా.దారి సమస్యతో పరస్పరం దాడులు చేసుకుంటుంటే అది టీడీపీకి అంటగడుతారా..?మట్లి వారిపల్లెలో 25మంది రైతు కుటుంబాలు వెళ్లే మార్గాన్ని రిటైర్డ్ లెక్చరర్ కంచె వేసి అడ్డంకులు సృష్టించారు.ఆ దారి కూడా ప్రభుత్వం భూమిలోనే ఉంది. పోలీస్ లు సమస్య పరిష్కారానికి వెళ్లితే దౌర్జన్యం చేశారని అసత్య ఆరోపణలు చేశారు. ఈ అంశాలన్నింటినీ సాక్ష్యాధారాలతో నిరూపించేందుకు మేము సిద్ధమని,మీరు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. సీనియర్ నాయకుడు ఆర్ వి రమణారెడ్డి మాట్లాడుతూ డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సహదేవ రెడ్డి పై సిట్ అధికారులు నిఘా ఉంచారని అన్నారు. మీరు చేస్తున్న తప్పిదాలకు చట్టం నుంచి తప్పించుకునే ప్రసక్తే లేదని ఆయన తీవ్రంగా మండిపడి విమర్శలు చేశారు. క్లస్టర్ ఇన్చార్జి కొట్టే శివకుమార్ మాట్లాడుతూ అన్యాయాలు అక్రమాలు తో భూకబ్జాలు చేయడం మీకే చెల్లునని వైయస్సార్ కాంగ్రెస్ నాయకులు పై విమర్శలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు మునస్వామి నాయుడు, మండల ప్రధాన కార్యదర్శి మదనమోహన్, సహదేవ రెడ్డి, అనంత చంద్రశేఖర్, గురుమూర్తి, సుబ్రమణ్యం, మల్లికార్జున రెడ్డి, మురళి, అంజి రెడ్డి హైదరవల్లి, ముని రామయ్య, వెంకీ కమూలపల్లి రమణారెడ్డి, ప్రతాపరెడ్డి కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు అందుబాటులో ఉన్నాయి

**విడవలూరు జూలై 29 సూర్య న్యూస్ :** రైతులకు పచ్చి రొట్టె విత్తనాలు సబ్సిడీపై అందిస్తున్నట్లు విడవలూరు వ్యవసాయ అధికారిని సిహెచ్ఎస్ లక్ష్మి చెప్పారు. ఆమె మంగళవారం నాడు ఏడవలూరులోని రైతు సేవ కేంద్రంలో పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంట సాగు చేసిన రైతులందరూ సం బంధిత రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయ కులను సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. అదే ప్రకారం వెబ్ ల్యాండ్ లో అందుబాటులో లేని పంట సాగు చేసే రైతులు కూడా మీ యొక్క వివరాలను సంబంధిత రైతు సేవా కేంద్రాల్లో వి ఐ ఏ లకు ఇచ్చిన ఎడల పై అధికారుల నుండి అనిమైతే వచ్చిన వెంటనే ఆ ఏవరాలను కూడా పంట నమోదు చేయుటకు వెసులుబాటు ఉందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో వి ఏ ఏ లు కె విష్ణుప్రియ ఏ సుభాషిని పాల్గొన్నారు.









# హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు ట్రంకుపెట్టే వెంటనే ఇవ్వాలి

## వైస్సార్ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంశీయాదవ్

**గుంతకల్లు జూలై 29 సూర్య న్యూస్ :** పట్టణంలో ఉన్నటువంటి కేజీబీవీ హాస్టల్లోపాఠశాలలు మొదలై రెండూ నెలలు పూర్తి కావస్తున్న ఇప్పటివరకు వాళ్లకు ఇవ్వాల్సిన దోమతెరలు, దుప్పట్లు ,ట్రాంకు పెట్టెలు అందించలేని దుస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉంది. విద్య కోసం వేలాది కోట్ల రూపాయలు విడుదల చేసాం అని ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెబుతుంది తప్ప ఏ ఒక్క విద్యార్థి కి కూడా మంచి చేసిన పాపాన పోలేదు.



హాస్టల్ విద్యార్థులకు దుప్పట్లు లేక దోమలతో చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి హాస్టల్లో ఏర్పడింది.హాస్టల్ విద్యార్థులకి దుప్పట్లు, ట్రంకు పెట్టెలు ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేని ప్రభుత్వం ఇంకెవరికి న్యాయం చేస్తుందని వైయస్సార్ విద్యార్థి భాగంగా మేము డిమాండ్ చేస్తా ఉన్నాం. హాస్టల్ విద్యార్థులకు ఇచ్చే కాస్మోటిక్ చార్జీలను పెంచాలి. ప్రతి హాస్టల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలి. విద్యార్థులకు నాణ్యత కలిగిన ఆహారాన్ని అందించాలని వైయస్సార్ విద్యార్థి విభాగంగా ఈ కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు న్యాయం చేస్తుందని మేము విన్నపిస్తూ లేనిపక్షంలో వైయస్సార్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు కూడా శ్రీకారం చుడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు మణికంఠ , ఉపాధ్యక్షులు అశోక్ ,విద్యార్థి నాయకులు శీన,లడ్డు పవన్,శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై ప్రజలందరూ... అవగాహన కలిగి ఉండాలి

**బుక్కపట్నం జూలై 29 సూర్య న్యూస్ :** క్షయ వ్యాధి పట్ల నిర్లక్ష్యము వహించరాదని ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, డిటిసి సూపర్వైజర్ ఆబీద్ భాషా తెలిపారు.



మంగళవారం బుక్కపట్నం మండల కేంద్రంలో క్షయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇస్తారని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సి వై టి బి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో డాక్టర్ సురేష్ ఎమ్మెల్యే హెచ్ పి సుమలత టీబి హెచ్వి రాజేశ్వరి వైద్య సిబ్బంది ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉనికి కోల్పోతున్నఆదివాసీల బుక్ విడుదల

# ముదురుతున్న రగడ

### అదే ఆదివాసీల నుండి ఉనికి కోల్పోతున్న రిటైర్డ్ ఐ ఏ ఎస్ బాబూరావు నాయుడు


**పాడేరు జూలై 29సూర్య న్యూస్:** సర్వోనత ఉన్న స్తానంలో పని చేసి పదవి విరమణ చేసినా తరువాత గిరిజన ప్రాంతానికి చెందిన ఓ రిటైర్డ్ అధికారి వివిధ సర్వేల నివేదిక, తన పరిశీలన, తన సర్వే ఆదరంగా ఇటీవల ఆయన ఉనికి కొల్పోతున్న ఆదివాసీలు పేరిటా ఒక బుక్ రచన చేస్తూ ప్రింటింగ్ చేసి విడుదల చేసినా విషయంపాఠకులతెలిసిందే...! విడుదల చేసిన కొద్ది రోజుల తర్వాత నుండి ఆ బుక్ లో గిరిజన తెగలకు కొంత ఇబ్బంది కారంగా ఉందనే ఆరోపణలతో వివాదా స్పదంగ రగడ మొదలైంది. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం దోకులూరు గ్రామానికి చెందిన తమర్బ బాబూరావు నాయుడు (రిటైర్డ్ ఐ ఏ ఎస్) అధికారి వివిధ సర్వేల నివేదిక, తన పరిశీలన, తన సర్వే ఆదరంగా ఇటీవల ఆయన ఉనికి కొల్పోతున్న ఆదివాసీలు పేరిటా ఒక బుక్ రచన చేస్తూ ప్రింటింగ్ చేసి విడుదల చేసినా విషయంపాఠకులతెలిసిందే...! కాకపోతే అనతి కాలంలో కొన్ని సామాజిక వర్గాల వారు ఆ బుక్ లో కించపరిచే విధంగా ఉందని వెంటనే క్షేమపన చెప్ప లని డిమాండ్' చేస్తూ హెచ్చరిస్తున్నారు. ఇలా అల్లూరి జిల్లా వ్యాపితంగా అయ్యా సామాజిక వర్గాల వారు వరుసగా ప్రెస్ మీట్స్ ప్రకటనలు , మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి రగడ చేస్తున్నారు. ఇప్పటికే అటు రంపచోడవరం మొదలు కొని ఇటు శ్రీకాకుళం వరకు దీని మీద రచ్చ రచ్చ కొనసాగుతూ వస్తున్న పరిస్థితి కనబడుతుంది. ఓ బాధ్యతగల ఆదివాసీ అయి ఉండి సర్వోన్నత స్థానం లో పని చేసి నివేదిక ఆధారంగా ఇలా సామాజిక వర్గాల మధ్య చిచ్చు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ముక్తా కంఠంతో నిలదీసే పరిస్థితిని బాబురావు నాయుడు ఎదుర్కొంటున్నారు. గత వారం కొండదొర సామాజిక వర్గాల వారు ఇదే అంశం పై పెద్ద ఎత్తున ఆయన పై విరుచుకు పడ్డారు. అది మరవక ముందు విశాఖ పట్నంలో అఖిల ఆదివాసీ పరిషత్ సంఘం నేతలు ఆందోళన వ్యక్తం చేశారు, పాడేరులో వాల్మీకి మహర్షి సంఘం నేతలు కూడా వాల్మీకి సామాజిక వర్గం వాళ్లకు కించ పరిచే విధంగా, వారి మనోభావాలు దెబ్బతియం లాంటి ప్రచురణ అందులో ఉందని ఆందోళన చేయడం, ఇలా గిరిజన ప్రాంతాల్లో అనేక సామాజిక వర్గాల వారు ఆ బుక్ చదివేక ఆందోళన వ్యక్తం చేస్తూ మరి మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి రగడ చేస్తున్నారు. కొంతమంది విశ్లేషకులు ఎందుకు ఇలా చిచ్చు రగడ అయ్యే అంశాలతో కూడిన దాన్ని బుక్ రూపంలో విడుదల చేయడం అవసరమా...? ప్రశాంతంగా ఉన్నా ఆదివాసీల మధ్య మనకు మనమే రగడలు సృష్టించి స్థారాస్థాయి కి వెళ్ళే విధంగా చేసుకోవడం వల్ల లాభం ఎవరికి...? దీని మూలంగా నష్టం ఎవరికి...? అనేది కనీసం ఆయన కైన అర్థం అవుతుందా అని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కొంత మంది మేధావులు రిటైర్డ్ ఐ ఏ ఎస్ అధికారి బాబురావు నాయుడు మౌనం విడిచి ముందుకు వచ్చి తన మనసులో మాట బహిరంగ చెప్పకపోతే చినికి చినికి చిరు గాలి వాన పెద్ద ప్రళయ గాలి వాన గా రావడం ఖాయమని దీని వల్ల ప్రశాంత గిరిజన ప్రాంతం సామాజిక వర్గాల మధ్య చిచ్చు రగడ అయ్యే ప్రమాదాలు లేక పోలేదు వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉనికి కొల్పోతున్న ఆదివాసీలు మాట పక్కన పెడితే రగడ ఎటు దారి తీస్తుందో వేచి చూడాల్సిందే మరి...?

# పార్థివ దేహానికి నివాళులు అర్పించిన కాలువ భారత్

**రాయదుర్గం జూలై 29 సూర్య న్యూస్:** గుమ్మఘట్ట మండలం తాళ్లకేర గ్రామంలో వీరభద్రప్ప మృతి చెందగా వారి పార్థివ దేహానికి నివాళి అర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాలువ భారత్ వారు తమ సొంత నిధులతో వారి కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కాలువ సన్నన్న, మండల కన్వీనర్ గిరి మల్లప్ప, వీరాపురం సర్పంచ్ నాగరాజు, బేలోడు సంజీవ, పై దొడ్డి రాజు, కేపీ దొడ్డి నాగరాజు, కేపి కుంట రాము, బిటిపి చిన్నకృష్ణ, తాళ్లకేర తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే కాలువ

**రాయదుర్గం జూలై 29 సూర్య న్యూస్:** డీ. హీరేహాల్ మండలం, మలపనగుడి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో పర్య టించిన ఎమ్మెల్యే కాలువ శ్రీనివా సులు . వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబు సారథ్యంలో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకుంది. వైసీపీ విధ్వం సం. అరాచక పాలనకు స్వస్తి చెప్పాలంటూ టీడీపీ, జనసేన, బీజేపీ జట్టుకట్టి జనం మధ్యకు వెళ్లాయి. ప్రజల విశ్వాసాన్ని గెలు చుకొని ఎన్టీఏ కూటమి అధికారం చేపట్టింది. ఎన్నికల సమయంలో సూపర్ సిక్స్ పథకాలు ద్వారా 'ఇంటింటా సంక్షేమం.పల్లెపల్లెన ప్రగతి చేసి చూపిస్తాం' అంటూ ప్రధాన హామీలు ఇచ్చారు.ప్రజలంతా సుఖ, సంతోషాలతో జీవించాలని, పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతగానో శ్రమిస్తున్నారు.





ఎన్నికల్లో తామిచ్చిన హామీల్లో.రూ.4వేలకు పెరిగిన పెన్షన్ సక్రమంగా సకాలంలో కూటమి ప్రభుత్వం అందిస్తోంది. ఒక ఇంట్లో చదువుకుంటున్న పిల్లలు ఎంత మంది ఉంటే అందరికీ ఏడాదికి ఒక్కొక్కరికి రూ.15వేలు చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా రూ.10వేల కోట్లు పేదలకు అందిస్తున్నాము. కూటమి పాలనలో తమ బిడ్డలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందని ప్రజలు హర్షిస్తున్నారు. ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాము. అన్నదాత సుఖీభవ పేరుతో ఇచ్చే డబ్బులు త్వరలోనే రైతులకు అందుతాయి. ఆగస్టు 15 నుంచి మహిళలకు, అక్క, చెల్లెలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కూటమి ప్రభుత్వం కల్పిస్తోంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలి ఏడాదిలో ఇన్ని హామీలు అమలు చేయడం అనేది చాలా సహ సోపేతమైన చర్య. సంక్షేమంతో పాటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలపడానికి ప్రభు త్వం శక్తివంచలేకుండా పని చేస్తోంది. ఏ గ్రామానికి వెళ్ళినా, ఏ వార్డులో పర్యటించిన ప్రజలు నిండు మనసుతో ప్రభుత్వానికి కృతజ్ఞత భావాన్ని తెలియచేస్తున్నారు.ఈ కార్యక్రమం లో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ గోడసలపల్లి హనుమంత్ రెడ్డి, మండల కన్వీనర్ మోహన్ రెడ్డి. మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## సీయం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన
# ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

**బుక్కరాయసముద్రం జులై 29 సూర్య న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోని పేదలకు ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో రూ.14,84,931 రూపాయల సి.యం.ఆర్.ఎఫ్.





చెక్కులు ను ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేదలకు అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక ఇబ్బందులు తో బాధ పడుతున్న పేదలకు భరోసా ఇవ్వడం చాలా సంతోషమని పేదలను ఆర్థికంగా ఆదుకుంటున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ధన్యవాదాలు తెలిపారు.

## ఎరువుల దుకాణాలను ఆకస్మిక
# తనిఖీ చేసిన ఆర్డీఓ


**జగ్గయ్యపేట జూలై29 సూర్య న్యూస్:** జగ్గయ్యపేట పట్టణంలో ఎరువులు,పురుగు మందులు,విత్తనాలు అమ్మే దుకాణాలను నందిగామ ఆర్డిఓ కె బాలకృష్ణ మంగళవారం



ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. పట్టణంలో గ్రోమోర్ కంపెనీ, శ్రీ ప్రియా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్, సీడ్స్ దుకాణాలను ఆర్డిఓ తనిఖీలు చేశారు. దుకాణంలో స్టాక్ పాయింట్స్,షాపు రెన్యువల్,ఈ పాస్ రికార్డులను తనిఖీ చేసారు.గ్రోమోర్ కంపెనీలో ఈ పాస్ లో అరటన్ను తేడాను గమనించారు.దానికి సంబంధించిన స్టాక్ అమ్మకం ఎంట్రీ చేయకపోవడంతో తేడా ఉన్నట్లు వెంటనే వాటిని కూడా ఈ పాస్ లో ఎక్కించాలన్నారు.శ్రీ ప్రియా ఫర్టిలైజర్స్ షాపులో కొన్ని కంపెనీలకు సంబంధించి అమెన్మెంట్ రెన్యువల్ లేకపోవడంతో వారిపై ఆయన ఆగ్రహించారు.ప్రతి ఫర్టిలైజర్స్ షాపులో డిఏపి,యూరియా కొరత లేకుండా రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు.వేరొకటి కొంటే డిఏపి,యూరియా అమ్ముతామని తెలియజేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు.కృత్రిమ కొరతను సృష్టించి రైతులను ఇబ్బందులు గురిచేస్తే మరియు అధిక ధరలతో అమ్మితే సహించేది లేదన్నారు.ఈ సంవత్సరం నుండి పర్యావరణం మరియు ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి 12 శాతం నానో యూరియాని ఖచ్చితంగా రైతులకు అవగాహన కల్పించి అమ్మాలన్నారు. ఇబ్బందులకు గురిచేస్తే రైతులు కలెక్టర్ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ నిసంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ జగ్గయ్యపేట ఏడిఏ సి భవాని,వరలక్ష్మి, జగ్గయ్యపేట ఆర్ఐ సూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలు పంచుతూ ప్రజల నుంచి...
# అభిప్రాయ సేకరణ:ఎమ్మెల్యే జయసూర్య

**నందికొట్కూరు జూలై 29 సూర్య న్యూస్.** మండలం లో మల్యాలలో మంగళవారం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే గిత్త జయసూర్య




పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, పింఛన్ల పెంపు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నియోజక వర్గంలో జరిగిన అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేస్తున్నారు. కేవలం ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడమే కాకుండా, ప్రజల నుంచి అభిప్రాయాలు, సూచనలు కూడా స్వీకరిస్తున్నారు.ఏడాది కాలంగా ప్రభుత్వం చేపట్టిన, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు నేరుగా వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం,భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై కూడా ఈ ప్రచారంలో అవగాహన కల్పిస్తున్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలోకూటమి నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగింది.

## వరుణీ కోసం శ్రీ మాత బంగారమ్మ అవ్వ
# ఆలయంలో పూజలు

### గోవింద నామస్మరణతో మారుమోగిన వీదులు

**నందవరం జులై 29 సూర్య న్యూస్:** నందవరం గ్రామంలో వెలసిన శ్రీ మాత బంగారమ్మ అవ్వ ఆలయంలో మంగళవారం వరుణ దేవుని కోసం ప్రత్యేక పూజలు



నిర్వహించారు.వర్షాలు ముఖం చాటేసి నెల రోజులు అవుతున్న వర్షాలు సరిగా కురవడం లేదని ఉదయం తుంగభద్ర గంగా జలాల కోసం గంగవరం గ్రామానికి వెళ్లి నదిజలాల కోసం కిందిగేరి, పై గేరి పెద్దలు,యువకులు, మేళ తాళాలతొ ఊరేగింపు గా వెళ్లి నది జాలాలను తీసుకొచ్చి ఊరిలో గ్రామ దేవతలకు అభిషేకం,పుజలు చేస్తే , వానలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయని,గ్రామస్తుల విశ్వాసం. సాయంత్రం డప్పు వాయిద్యాల నడుమ నది జలాలతో వచ్చి గోవింద నామ



స్మరణతో పురవీదులు మారుమోగయి. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మొదటి మంగళవారం ఇలా చేయడం ఆనవాయితీగా వస్తుందని ,గ్రామ పెద్దలు తెలిపారు. ఉదయం నుండే మాత బంగారమ్మ అవ్వ కు ఆకుపూజ,కుంకుమార్చన, వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాత్రి అమ్మవారికి ఆలయంలో భజన కార్యక్రమం జరుగుతుందని ఈ భజన కు గాయకులు, మాలపల్లి అంజినేయులు, లచ్చుమారి,నరసింహులు, విచ్చేసి అఖండ భజనలు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు,యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఊరు అభివృద్ధి కోసం నావంతుగా సాయమందిస్తా

**- టిడిపి యువ నాయకుడు లెజెండ్ ఎన్.సి.శివప్రకాష్**

**హొళగుంద - ధణాపురం రహదారికి డబుల్ రోడ్డు కోసం ప్రత్యేకంగా ప్రతిపాదనలు - వేదవతి ప్రాజెక్టుతో ఆలూరు తాలూకా సస్యశ్యామలం**

**పార్లమెంటు,అసెంబ్లీ సమావేశాల్లో ఎంపి.బస్తిపాటి నాగరాజు మరియు ఎమ్మెల్యే విరుపాక్షిలు ఆలూరు సమస్యలపై గళం విప్పాలి**

**పార్టీకి కట్టుబడిన వారికే హొళగుంద నుండి పార్టీలో పటిష్ట స్తానాన్ని కల్పించాలి**

**హొళగుంద జూలై 29 సూర్య న్యూస్:** మండల అభివృద్ధి కోసం తాను ఎల్లప్పుడూ తనవంతుగా సాయం అందిస్తానని టిడిపి యువ నాయకుడు లెజెండ్ ఎన్సి.శివ ప్రకాష్ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాను హొలగుంద మండల వాసిగా పుట్టి పెరిగి, ఆలూరు తాలూకా కేంద్రంలో విద్యాభ్యాసం చేసి, ఆదోని పట్టణంలో వ్యాపార రీత్యా స్థిరపడ్డానని అయితే తనకు ఈ మూడు పట్టణాల నుండి ఎంతో అవినాభావ సంబంధం ఉందని అన్నారు. అయితే ఆలూరు నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతంగా ఉండటానికి ఇక్కడి రహదారి విద్య వైద్యం , సాగు తాగునీరు తదితర అంశాలే కారణమని, వీటన్నిటిని సమకూరిస్తే ఆలూరు నియోజకవర్గం అన్నిట్లోనూ అభివృద్ధి చెందిన తాలూకాగా ప్రసిద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా హొళగుంద ధనాపురం రహదారి నిర్మాణం చేపట్టాలని, ఇందులోనూ డబల్ లైన్ రోడ్డుగా మరమ్మత్తులు చేసి హైవేగా అభివృద్ధి పరచాలన్నారు. దీనిపై ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులు, మరియు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి సైతం తాను తీసుకువెళ్లానన్నారు. అంతే కాకుండా హొళగుంద ధణాపురం నుండి డబుల్ లైన్ రహదారి ఏర్పడితే ఈ రహదారి గుండా హుబ్లీ, హొస్పేట్, అలాగే ప్రసిద్ధ పర్యాటక కేంద్రంగా ఉన్న హంపికి సైతం అతి దగ్గరగా ఎన్నో కిలోమీటర్ల రహదారి చేరువవుతోందని అన్నారు. కావున ప్రస్తుతం ఉన్న నాయకులు మరియు ఎమ్మెల్యే సైతం పార్టీలకతీతంగా ఈ రహదారి నిర్మాణం



కోసం గళం విపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ఆలూరు నియోజకవర్గం సస్యశ్యామలంగా విరజిల్లేందుకోసం ఆలూరు ప్రాంతం అన్నపూర్ణగా వెలిగేందుకు వేదవతి ప్రాజెక్టు, నగర డోనా రిజర్వాయర్ నిర్మాణం చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ రెండు సాగునీటి ప్రాజెక్టులు చేపడితే ఆలూరు నియోజకవర్గంలోని ఆరు మండలాలతో పాటు, ఆదోని మండలంలోని పలు గ్రామాలకు సైతం తాగు సాగునీరు అందించిన వారమవుతామని అన్నారు. ఇందుకు ప్రత్యేకంగా కూటమి ప్రభుత్వం వేదవతి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి, నగర డోన రిజర్వాయర్ ద్వారా, రైతులకు సాగునీటిని అందించేందుకు కృషి చేయాలని ప్రభుత్వం ఎందుకు ముందుకు రావాలని అన్నారు. అంతేకాకుండా ఆలూరు నియోజకవర్గంలో రహదారులు దుర్భర స్థితికి చేరుకున్నాయని, ప్రాజెక్టులు నిర్మించి రహదారులు నిర్మిస్తే, వెనుకబడిన ప్రాంతం కాస్త అభివృద్ధి చెందిన ప్రాంతంగా చేసేందుకు స్థానికంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు ఆస్కారం ఉందని అన్నారు. కావున జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపి.నాగరాజు, జిల్లా తెదేపా అధ్యక్షులు తిక్కారెడ్డి, ఆలూరు అబ్జర్వర్ మరియు అనంతపురం ఆర్టీసీ చైర్మన్ పూల నాగరాజు, మరియు ఎమ్మెల్సీ బీటీ నాయుడు, తదితరులు ఆలూరు పై ప్రత్యేక శ్రద్ధ వహించి సంబంధిత సమస్యలను పరిష్కరిస్తే , ఆలూరు నియోజకవర్గం లోని ప్రతి చెట్టు చేమ, వేదవతి ద్వారా నీరు త్రాగిన ప్రతి ప్రాణి కూడా వారికి రుణపడి ఉంటుందని అన్నారు. అలాగే పార్టీ విషయంలోనూ కూడా తమ కుటుంబం పార్టీకి కట్టుబడి ఉందని, దీన్ని గుర్తించి తమకు శ్రీశైలం ఆలయం ట్రస్టు బోర్డు డైరెక్టర్గా అవకాశం కల్పించాలని అన్నారు. పార్టీకి కట్టుబడి పని చేసిన వారికి పార్టీ ఎల్లప్పుడూ గుర్తిస్తుందని, విషయాన్ని ఏ ఒక్క కార్యకర్త నాయకుడు కూడా మరువరాదని అన్నారు. పార్టీలో విభేదాలను పక్కనపెట్టి అభివృద్ధి కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని దిడ్డి కాలనీ, పలు కాలనీలలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పథకాల గూర్చి వివరించారు. అలాగే కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంస్థ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయమైనవి

### జగరాజుపల్లి పాఠశాలలో ఘన సన్మాన కార్యక్రమం

**పుట్టపర్తి జులై 29 సూర్య న్యూస్:** విద్యాబోధనకు తోడు విద్యా రంగాభివృద్ధికి అంకితంగా కృషి చేసిన ఉపాధ్యాయుల సేవలు అశిర్వచనీయం, మరువలేనివని జగరాజుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట శివారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయులైన ఈశ్వర్ నారాయణరెడ్డి, మనోహర్, ఉమాదేవి, వినోద్, బాబు, భక్తవత్సలం లకు పాఠశాలలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా



ఉపాధ్యాయులు తన బాధ్యతను పూర్తి నిజాయితీగా, శ్రద్ధగా నిర్వర్తించి విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసిన విధానాన్ని ప్రస్తావించారు. విద్యను ఓ సేవగా భావించి విద్యార్థుల వికాసానికి పాటుపడిన ఉపాధ్యాయులు, వారి కృషి ద్వారా పాఠశాలకు ప్రత్యేక గుర్తింపు తీసుకురచ్చారని ఆయన కొనియాడారు.

**పాఠశాల అభివృద్ధిలో అపూర్వ కృషి:** విద్యాబోధనతో పాటు పాఠశాలలో అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాల అమలు వంటి అన్ని రంగాల్లో ఈ ఉపాధ్యాయుల కృషి ఉంది. విద్యార్థుల్లో అణకువ, నైతిక విలువలు, సమాజం పట్ల బాధ్యతా భావం కలిగించేందుకు వీరంతా పనిచేశారు.

**విద్యార్థుల ప్రేమతో నిండిన వీడ్కోలు:** వీడ్కోలు కార్యక్రమంలో భావోద్వేగ దృశ్యాలు చోటుచేసుకున్నాయి.పాఠశాల విద్యార్థులు తమ ఉపాధ్యాయుల కోసం ప్రత్యేకంగా పాటలు, గీతాలు పాడారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూఉపాధ్యాయులు విద్య మాత్రమే కాకుండా జీవితపాఠాలు కూడా నేర్పారని, వారి సూచనలు తమ భవిష్యత్తుకు మార్గదర్శకంగా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగరాజుపల్లి పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైద్య సిబ్బంది ప్రజా ఆరోగ్యాంపై
# దృష్టి సారించాలి

### దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**పాడేరు జూలై 29 సూర్య న్యూస్:** జిల్లా ముంచంగిపుట్టు మండలం కిలగడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి దారెలా పంచాయతీలో ఉన్న సబ్ - సెంటర్ ను తెదేపా డివిజన్ నాయకులు, దారెలా సర్పంచ్ పాంగి.పాండు రంగ స్వామి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన సచివాలయం సిబ్బంది, ఏ.ఎన్ ఎం,ఆశ వర్కర్స్ తో మాట్లాడుతూ...ఎపిడమిక్ సీజన్ కావడంతో వైద్య సిబ్బంది ప్రజారోగ్యాంపై అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు వైద్య సేవలు పై చైతన్య పరచాలని



సూచించారు.పంచాయతీ లో శానిటేషన్ సజావున జరగాలని సచివాలయ సిబ్బంది కి ఆదేశాలు జారీచేశారు. ప్రజారోగ్యం దృష్ట్యా ప్రజలకు అప్రమత్తం చేయాలని ఎపిడమిక్ సీజన్ ప్రారంభం కావస్తుంది కాబట్టి ప్రతి ఒక్కరు వేడి నీళ్లు త్రాగాలని ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, జలుబు జ్వరం వచ్చిన వెంటనే వైద్య సిబ్బందిని కలిసి రక్త పరీక్ష చేయించుకుని తగిన మందులను వాడాలని, దగ్గు జలుబు జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తంగా ఉండి వైద్యుల సూచనలు తీసుకోవాలని గ్రామాల్లో ఆశ వర్కర్,ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అవగాహనా కల్పించాలని ఎపిడమిక్ సీజన్ లో ప్రజలు జాగ్రత్తగా ఆరోగ్యంగా ఉంచవలసిన బాధ్యత ఆశ వర్కర్స్, సచివాలయం ఎ ఎన్ ఎం ప్రజలకు అప్రమత్తం చేయాలని సూచనలు చేసారు.ఈ కార్యక్రమంలో సచివాలయం మహిళా పోలీస్, ఆశ వర్కర్స్, అగ్రికల్చర్'అసిస్టెంట్,పాల్గొన్నారు.

## పి4 బంగారు కుటుంబంలో ప్రతి ఒక్కరూ
# భాగస్వాములు కావాలి

### ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పిలుపు

**కాకినాడ బ్యూరోజూలై 29సూర్య న్యూస్:** ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నా కొన్ని కుటుంబాలు ఇంకా అట్టడుగు స్థాయిలోనే ఉండిపోతున్నాయని గ్రహించిన సీఎం చంద్రబాబు నాయుడు పి4(పబ్లిక్ ప్రయివేటు ప్రజల పార్ట్నర్షిప్)పథకం ప్రవేశపెట్టారని కాకినాడ నగరంలో స్థితిమంతులు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) పిలుపునిచ్చారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలో పి4 పథకంపై ఎమ్మెల్యే కొండబాబు అధ్యక్షతన నగరంలోని వ్యాపార, పారిశ్రామిక వేత్తలు, భవన నిర్మాణ దారులు, వైద్య ప్రముఖులు, విద్యా సంస్థలు ప్రతినిధులు, ఉద్యోగులతో అవగాహన, సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా కాకినాడ పాల సంస్థ అదనపు కమిషనర్ సుధాకర్ మాట్లాడుతూ పి 4 కార్యక్రమం సారాంశాన్ని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పీ 4 కార్యక్రమంలో దత్తత తీసుకున్న వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సభలో తెలియజేశారు.ఈ సందర్భంగా సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ పేదరికంలో అట్టడుగున ఉన్న పేద ప్రజలను పైకి తీసుకువచ్చేందుకు స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, ధనవంతులు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగ్యస్వామమై కాకినాడ లో విజయవంతం చేయాలని సూచించారు. 20 నుండి 25 కుటుంబాలకు చేయూత ఇచ్చేందుకు మునిసిపల్ ఉద్యోగులు సిద్ధంగా ఉన్నారన్నారు. సీఎం చంద్రబాబు పేదరిక నిర్మూలన ధ్యేయంగా పి4 కార్యక్రమం చేపట్టారని పేదలను ఆదుకునేందుకు పి4 కార్యక్రమం తోడ్పడుతుందన్నారు. గతంలో సీఎం చంద్రబాబు జన్మభూమి కార్యక్రమం ద్వారా విదేశాల్లో స్థిరపడిన తెలుగువారిని




భాగస్వాములు చేసి పల్లెలను అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఆదాయాన్ని బట్టి ఖర్చులు ఉండాలి. విచ్చలవిడిగా ఖర్చులు చేస్తే కుటుంబాలు విచ్ఛిన్నం అవుతాయన్నారు. గతంలో విజన్ 2020 ప్రవేశపెట్టి సీఎం చంద్రబాబు ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశారన్నారు. రాష్ట్రం విడిపోయాక చంద్రబాబు 2047 విజన్ తో ముందుకు వెడుతున్న సమయంలో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని అధోగతి వైపు తీసుకువెళ్లిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతోందని అయినప్పటికీ కొంత మంది పేదలు అట్టడుగు స్థాయిలో ఉండిపోతున్నారన్నారు. కాకినాడ నగరంలో సుమారు 15వేల కుటుంబాలు పేదరికానికి దిగువన ఉండిపోయాయని సర్వేలో గుర్తించడం జరిగిందన్నారు. స్వచ్ఛంద సంస్థలు, లయన్స్, రోటరీ వంటివి ఎంత సహకారం అందించినా పేదల కుటుంబాల్లో మార్పు రావడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ఆలోచన మేరకు పి4 పథకం కింద పేదవారికి సాయం చేయాలని స్థితి మంతులు వారి పరిధిలో కొన్ని కుటుంబాలను దత్తత తీసుకోవాలని కోరారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఏర్పాటు అయ్యాకా నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసామని ప్రతిఒక్కరు సాయం అందించాలని కోరారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ దగ్గర ఫండింగ్ లేదు మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆలోచించి చేయగలిగింది చేస్తామని అధ్యక్షుడు గ్రంధి బాబ్జి పేర్కొన్నారు. అవకాశం ఉన్నంత మేర ఎప్పుడూ సాయం చేస్తామని ఈ పథకం ద్వారా నెలకు లక్ష రూపాయలు వ్యయం చేస్తామని ఎస్వీఎస్ నారాయణమ్ మురళి అన్నారు. షిప్పింగ్ ఏజన్సీస్ బాబు మాట్లాడుతూమా ప్రతినిధులతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీ చిట్టూరి రవీంద్ర మాట్లాడుతూప్రభుత్వాలు మారినా ఈ పథకం కొనసాగాలన్నారు. ఒక కమిటీ ఏర్పాటు చేసి నిరంతరం కొనసాగించేందుకు కృషి చేయాలని పి4 పథకానికి తన సహకారాన్ని అందిస్తామన్నారు. బాదం బాలకృష్ణ మాట్లాడుతూ నెలకు లక్ష రూపాయలు తగ్గకుండా సహాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు వ్యాపార వేత్తలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్ సమావేశానికి హాజరైన వివిధ సంస్థల ప్రతినిధుల చేత పి 4 బంగారు కుటుంబాలకు మార్గదర్శకులుగా మారుతామని నినాదాలు చేయించారు. ఈ సమావేశంలో హెల్త్ ఆఫీసర్ డా.పృథ్వీచరణ్, టిపిఆర్ఓ శైలజ, మునిసిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పి4 పై ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం

**ఆగస్టు 2న పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ**

**టిడిపి అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర**

**అరకు జూలై 29 సూర్య న్యూస్ :** రాష్ట్రంలో పేదవాడు పేదవాడిగా ఉంటేనే జగన్మోహన్ రెడ్డి లాంటి వ్యక్తులు మాటలు చెల్లితాయని అందుకే పేద కుటుంబాలను దత్తత తీసుకునే అద్భుత కార్యక్రమం పి 4 పై ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్ను దొర విమర్శించారు. పేదరికం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలని చంద్రబాబునాయుడు వేస్తున్న ప్రతి అడుగుకు ప్రతిపక్షాల ఆటంకాలు సృష్టిస్తున్నాయన్నారు. బ్రిటిష్ కాలం నాటి పద్ధతులను వైసిపి అమలు చేస్తుందన్నారు. పేదవాళ్లు ఎక్కువ సంఖ్యలో ఉంటేనే తమ మాటలు చెల్లితాయనే ఆలోచన వైసిపిలో ఉందన్నారు అందుకే స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేసే కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన పి4 పై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పి 4 లో ఎవరిని బలవంతం చేయడం లేదని ఎవరికి వారే స్వచ్ఛందంగా పేద కుటుంబాలను దత్తత తీసుకునే కార్యక్రమం తీసుకొచ్చారన్నారు. అరకు వేలి టౌన్ షిప్ లో మంగళవారం మండల అధ్యక్షుడు లోకోయి మహాదేవ్ ఆధ్వర్యంలో పెదలబడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు సమక్షంలో



సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఏయే ఇంట్లో ఏ మేరకు లబ్ధి చేకూర్చిందన్న విషయాలను వివరించారు. ప్రజలు ఈ సందర్భంగా దొన్ను దొర కి తెలియజేసిన సమస్యలను పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ పర్యాటక ప్రాంతమైన అరకు టౌన్షిప్ ను పరిశుభ్రంగా ఉంచుకోవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ప్లాస్టిక్ రహిత అరకుగా మార్చాల్సిన అవసరం ఉందని దానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. గిరిజనుల సంక్షేమం అభివృద్ధి ది అయిన ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇప్పటివరకు అమలు చేసిన మూడు గ్యాస్ సిలిండర్ల ఉచితం తల్లికి వందనం సామాజిక పెన్షన్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతున్నాయన్న విషయం ఈ కార్యక్రమం ద్వారా తెలిసిందన్నారు. భవిష్యత్తులో ఆగస్టు రెండో తేదీన పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ నిధులు విడుదల కానున్నాయని చెప్పారు ఆగస్టు 15వ తేదీన మహిళలకు ఉచిత సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలోనే నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు కూడా ప్రభుత్వం ప్రణాళికను సిద్ధం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పాంగి రాజు, సాప్ డైరెక్టర్ కోరసూజగదీశ్వరి, విజయ నాయక్ వైస్ ప్రెసిడెంట్ పాడి, చందు, క్లస్టర్ కో కన్వీనర్ కిల్లో మోహన్ యూనిట్ ఇన్చార్జి లక్ష్మీకాంత్ మాజీ సర్పంచ్ పెట్టెలి రాము వార్డు నెంబర్, సోనాయి గంగ వార్డు నెంబర్, నాగరాజు సూపర్ వార్డ్ నెంబర్ కామరాజు, సీనియర్ నాయకుడు శంకర్ నాయుడు, బొర్ర శ్యామ్, టిడిపి నాయకులు, సర్పంచ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

---

### సుడిగాలి పర్యటనగా హొళగుందలో

## సుపరి పాలనలో తొలిఅడుగు

**హొళగుంద జూలై 29 సూర్య న్యూస్:** హొళగుంద మండల కేంద్రంలో సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం సుడిగాలిగా జరిగింది. ఈ సందర్భంగా టిడిపి యువ



నాయకుడు లెజెండ్ ఎన్వి.శివ ప్రకాష్, ఈబిజి గోవింద్ గౌడ్, టీడీపీ మాజీ కన్వీనర్ వీరన్న గౌడ్, తదితరులు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో చేపట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు హొళగుంద మండల కేంద్రంలో 34,35,36, బూత్ లో పర్యటించి ప్రజల దగ్గరకు ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రజా శ్రేయస్సుకై చేపట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించారు. వారి సమస్యలను కూడా అడిగి తెలుసుకొని బూత్ ఇంఛార్జీలతో పై టిడిపి యాప్ లో అప్లోడ్ చేయించారు. ఈ కార్యక్రమంలో హొళగుంద మండలం టిడిపి కార్యకర్తలు నాయకులు, జనసేనా కన్వీనర్ అశోక్ ,మాజీ వైస్ ఎంపీపీ ఎర్రిస్వామి, సీనియర్ నాయకులు దిద్ది వెంకటేష్, తిప్పన్న, అబ్దుల్ సుభాన్, డివన్ భాష, రామంజి , గోవింద్, హుసేన్ పీరా, యువ నాయకులు మెయిన్, మల్లికార్జున, మంజునాథ్ గౌడ్ మరియు నారా %c% నందమూరి అభిమానులు భారీ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### వాహనం తో సహ రూ.7 లక్షల విలువ గల

## ఎర్రచందనం స్వాధీనం

**ముగ్గురు ముద్దాయిలు అరెస్ట్**

**చిన్నగొట్టిగల్లు జూలై 29 సూర్య న్యూస్:** జిల్లా అటవీ క్షేత్ర అధికారి వివేక్ ఆదేశాల మేరకు భాకరాపేట ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ కు అందిన ముందస్తు సమాచారం మేరకు అప్రమత్తమైన రేంజర్, తన సిబ్బందితో దాడులు నిర్వహించగా 8ఎర్రచందనం దుంగలను, వాహనంతో పాటు ముగ్గురు ముద్దాయిలను అటవీ అధికారులు అదుపులోకి



తీసుకున్నారు. ఫారెస్ట్ రేంజర్ వెంకటరమణ తెలిపిన వివరాలు మేరకు ఇలా ఉన్నాయి. 28వ తేదీ ఎర్రావారిపాలెం మండలంలో తలకోన నార్త్ బీట్ నందు కూంబింగ్ నిర్వహిస్తుండగా వాహనం లో అక్రమ రవాణా కు సిద్ధంగా ఉన్న 8ఎర్రచందనం దుంగలు తో పాటు ముగ్గురు ముద్దాయిలు పట్టుబడ్డారన్నారు. వీరు ఒంగోలు కు చెందిన షేక్ మునీర్ భాష, టి సుండుపల్లి మండలానికి చెందిన పాల రామ్ మోహన్, రాయచోటి కి చెందిన మాకుల జమీర్ లని తెలిపారు. పట్టుబడిన వాహనం తో సహ ఎర్రచందనం విలువ రూ. 7.50లక్షలు ఉంటుందని రేంజర్ వెంకటరమణ తెలిపారు. ఈ దాడుల్లో యఫ్ ఎస్ ఓ మునిస్వామి నాయక్, యఫ్ బి ఓ లు రాజేష్ కుమార్ ప్రదీప్ చంద్, లక్ష్మి ప్రసాద్ డ్రైవర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా సత్యసాయిబాబా...

## శత జయంతి వేడుకలు

**పామిడి జూలై 29 సూర్య న్యూస్ :** మండల కేంద్రమైన పామిడి పట్టణంలో పుట్టపర్తి సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సత్యసాయి శత జయంతి సందర్భంగా దేశ పర్యటనలో భాగంగా ప్రేమ రథ వాహిని మంగళవారం పామిడి పట్టణమునకు చేరుకున్న సందర్భంగా స్థానిక సత్య సాయిబాబా ట్రస్ట్ అధ్యక్షులు విశ్వనాథ్ రాజేశ్వరి దంపతులు



వారి ఇంటి ఆవరణంలో కళశం పూజ, అర్చనలు చేయించి మహా మంగళహారతి గావించారు. అనంతరం సత్యసాయి బాబా పక్కాదులు మాట్లాడుతూ పామిడి పట్టణానికి వచ్చిన సందర్భంగా వందలాదిమంది ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు అనంతరం భజన బృందంచే నగరోత్సవం నిర్వహించారు. ఈ రథం మన రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిందని ఇంచార్జ్ రామచంద్ర మూర్తి వెల్లడించారు. సత్యసాయి బాబా భక్తులందరికీ ఆయన ఫోటోలు, విభూది పంపిణీ చేశారు. స్థానిక సత్య సాయిబాబా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు సత్యసాయి భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### అవినీతి తాసిల్దార్ మనోహర్ బృందంపై...

## ఆగస్టు 7న ఆర్డీవో విచారణ

**ఎన్టీఆర్ బ్యూరో జూలై 29 సూర్య న్యూస్:** జిల్లా పరిధిలో జగ్గయ్యపేట తాసిల్దార్ కార్యాలయంలో ప్రభుత్వానికి సంబంధించిన కార్యకలాపాలను అనధికారికంగా ప్రైవేటీకరణకు పాల్పడినప్రస్తుతం పుల్ అడిషనల్ ఛార్జ్ తాసిల్దారుగా పి. మనోహర్ వారికి సహకరిస్తున్న వీఆర్వోలు శ్రీనివాస్, హుస్సేన్లపై ఆగస్టు 7వ తేదీన నందిగామ రెవిన్యూ డివిజన్లో కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్నట్లు



ఆర్డీవో బాలకృష్ణ నోటీసులను జారీ చేశారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జావిద్ అహ్మద్ చేసిన ఫిర్యాదు మేరకు ఆర్డీవో నందిగామ వారిని విచారణకు ఆదేశించారు. గతంలో జగ్గయ్యపేట రెవెన్యూ కార్యాలయ ఉప తాసిల్దారుగా ఎఫ్ఎసి తాసిల్దారు గా పనిచేసి ఆనాడు అనేక అక్రమాలకు, అవకతవకలకు పాల్పడటం జరిగింది. గతంలో అవకతవకలకు పాల్పడిన పలు ఫిర్యాదులు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో విచారణలో ఉన్నాయి. జగ్గయ్యపేట మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ పి. మనోహర్ సారథ్యంలో ప్రైవేటు వ్యక్తులు మరియు గత 16 సంవత్సరాలుగా ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇచ్చి ఇదే మండలంలో తిష్ట వేసిన గ్రామ రెవెన్యూ అధికారులు ఆర్.శ్రీనివాసరావు. హుస్సేన్ తదితరులు కొన్ని రికార్డులను తప్పించటం మరికొన్ని రికార్డులను ట్యాంపరింగ్ చేసే ప్రయత్నాలు ప్రతిరోజు కొనసాగిస్తున్నారు. రికార్డులను ట్యాంపరింగ్, ఆన్లైన్లో మార్పులు, మరికొందరు ఆఫీసులో ఉన్న రికార్డులను కట్టలు కట్టే పనులలో ఉన్నట్లు గమనించడం జరిగింది. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేటు వ్యక్తులతో ప్రైవేటు కార్యాలయంగా మార్చి గతంలో కార్యాలయ డిటీగా పనిచేసిన కాలంలో చేసిన తప్పులను పనులన్నీ నేడు సరి చేసుకోవటానికి ప్రయత్నం చేస్తున్నారు, అందులో భాగంగానే ప్రైవేటు వ్యక్తులు రికార్డులను సరి చేయటం గమనించాను. జగ్గయ్యపేట రెవెన్యూ కార్యాలయ సీసీ కెమెరాలు ఫుటేజీని భద్ర పరిచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని, కార్యాలయంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఫిర్యాదు చేశారు.

---

## సూర్య న్యూస్ కథనానికి విశేష స్పందన

**భవన నిర్మాణ పనులు పరిశీలన...వెంటనే పనులు ఆపాలి**

**పంచాయతీ ఈ ఓ.రమేష్ ఆదేశాలు జారీ**

**పాడేరు జూలై 29 సూర్య న్యూస్:** పాడేరు డివిజన్ కేంద్రానికి కూతవేటు దూరంలో కొత్త పాడేరు గ్రామ సమీప సాయి బాబా ఆలయం వద్ద గిరిజనుడి పేరిట గిరిజనేతరుడు నిర్మిస్తున్న బినామీ భవన నిర్మాణం విషయాన్ని సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ప్రచురించి వెలుగు లోకి తీసుకొచ్చిన విషయం పాఠకులకు తెలిసిందే...! కాగా పాడేరు పంచాయతీ ఈఓ రమేష్ తన సిబ్బంది తో మంగళవారం భవన నిర్మాణ పనులు పరిశీలన చేసి వెంటనే పనులను నిలిపేయాలని పనులు చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఆదేశాలు జారీ చేయడమే కాకుండా అక్కడ నుండి వాళ్లను వెళ్ల గొట్టరు. మరల యధావిధిగా పనులు చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించడంతో వెనుతిరిగారు. కాగా ఎవరనేది స్పష్టంగా తెలియక పోవడంతో నోటీసులు జారీ చేయలేదని పూర్తి వివరాలు సేకరించి వాళ్లను నిలుపు దల చేసే నోటీసులు జారీ చేస్తామని ఈఓ రమేష్ సూర్య న్యూస్ ప్రతినిధి కి తెలిపారు.




గిరిజనుల పేరుతో గిరిజనేతరుడు బహుళ అంతస్థు నిర్మాణం

సూర్య

## శ్రీ మఠం హుండీ ఆదాయం

# 5, 46, 06, 555

**రికార్డు స్థాయిలో శ్రీ మఠం హుండీ ఆదాయం**

**మంత్రాలయం జూలై 29 సూర్య న్యూస్ :** ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం హుండీ ఆదాయం 5,46,06,555వచ్చినట్లు శ్రీ మఠం






మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ముందుగా జూలై నెల 35 రోజుల హుండీ లెక్కింపు ను నిర్వహించామని తెలిపారు. భక్తులు కానుక రూపంలో సమర్పించిన హుండీ ఆదాయం కరెన్సీ 5,30,92,555, నాణేములు 15,14,000 బంగారం (127 గ్రాములు) , వెండి 1820 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులు ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ ఎస్కే శ్రీనివాసరావు, సురేష్, సిబ్బంది, సేవా కర్తలు ద్వారా నిర్వహించారు.

---

### ఘనంగా ఓసి-4 దుర్గ కంపెనీ మేనేజర్

## ముత్తు కుమార్ జన్మదిన వేడుకలు

**మణుగూరు జూలై 29 సూర్య న్యూస్:** పట్టణంలోని సింగరేణి కాలరీస్ ఉపరితల గని -4 దుర్గా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ (డి.ఐ.ఎమ్.పి.ఎల్) మేనేజర్ ఎస్.ఎస్ ముత్తు కుమార్ జన్మదిన వేడుకలు మంగళవారం నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మంగళవారం (డి.ఐ.ఎమ్.పి.ఎల్) గ్యారేజ్ నివాసంలో నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులందరి ఆధ్వర్యంలో మేనేజర్ ముత్తు కుమార్ కేక్ కట్ చేశారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని నేతాజీ వాకర్స్ క్లబ్ తరుపున శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం ఆయనకు నేతాజీ వాకర్స్ క్లబ్ మణుగూరు అని ముద్రించిన మెమొంటోను అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మేనేజర్ ముత్తు కుమార్ మాట్లాడుతూ దుర్గా ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో 1000 మంది వరకు ఉపాధి పొందుతున్నారన్నారు. ప్రైవేట్ కంపెనీలో కష్ట నష్టాలు ఉంటాయన్నారు. అయిన ఎన్ని ఒడిదుడుకులు వచ్చిన మణుగూరు పట్టణ ప్రజలు సోదర భావంతో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ ఆదరిస్తున్నారని కొనియాడారు. ప్రత్యక్షం, పరోక్షంగా సహాయ సహకారాలు అందిస్తున్న మణుగూరు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, వాణిజ్య వ్యాపారస్తులు, నేతాజీ వాకర్స్ టీమ్ సభ్యులకు ఋణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ వాకర్స్ క్లబ్ సభ్యులు సామా శ్రీనివాస రెడ్డి, రావులపల్లి రామూర్తి, జొన్నలగడ్డ వెంకటేశ్వరరావు, కనుకు రమేష్, హతి రామ్, తిరుపతిరావు, వినీల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### దేవిక వైన్స్‌లో30 వేల రూపాయలు

## 10 బాటిల్స్ చోరీ

**రాజమహేంద్రవరం జూలై 29సూర్య న్యూస్:** రాజమండ్రి రూరల్ పరిధిలోని కాతేరు ఫోర్ట్ బ్రిడ్జి సమీపంలో ఉన్న దేవిక వైన్స్‌లో చోరీ ఘటన చోటుచేసుకుంది. సోమవారం అర్ధరాత్రి 11 గంటల నుంచి మంగళ వారం తెల్లవారు జామున 3 గంటల మధ్య ఈ ఘటన జరిగినట్లు సమాచారం. వైన్స్ ఓనర్ బాలయ్య ఫిర్యాదు మేరకు త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దుండగులు షాపు లోకి ప్రవేశించి విలువైన మద్యం బ్రాండ్లలో పది ఫుల్ బాటిల్స్‌ను దొంగి




లించినట్లు, వాటి విలువ సుమారు 30 వేల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు. చోరీ చేసిన వారిలో కొందరు బాటిల్స్‌ను షాప్ వెలుపల వదిలిపెట్టినట్లు గుర్తించిన పోలీసులు, సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ కేసును త్రీ టౌన్ ఎస్సై అప్పలరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


---


### ఇంటింటికీ చంద్రబాబు మోసం...

## ప్రజలకు గుర్తు చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు

**గువ్వల శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో చంద్రబాబు మోసాలపై ఇంటింటి చైతన్య యాత్ర**

**బుక్కరాయసముద్రం జూలై 29 సూర్య న్యూస్ :** శింగనమల నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజనాథ్ పిలుపుమేరకు బుక్కరాయ సముద్రం మండలం గువ్వల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి చంద్రబాబు మోసం మోసపూరిత హామీలు రీకాలింగ్ కార్యక్రమం మండలం లోని కొర్రపాడు, నీలారెడ్డి పల్లి, రోటరీ పురం గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు గతంలో ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పించిన విధానాన్ని ప్రజలకు వివరిస్తూ తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోలోని అవాస్తవాలపై అవగాహన కల్పించారు. ప్రజలను మళ్ళీ మోసం చేయడానికి టీడీపీ





యత్నిస్తున్నట్లు నేతలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గువ్వల శ్రీకాంత్ రెడ్డి వైఎస్సార్సీపీ నాయకులు వరధ మనోహర్ రెడ్డి ,రామకృష్ణ రెడ్డి, జంతులూరు లక్ష్మీరెడ్డి, అంకె నరేష్, పూల నారాయణస్వామి, నాగరాజు, నాగ ఎర్రి నాగప్ప, చేదల్ల సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బి కె స్ సర్పంచ్ పార్వతి, చికెన్ నారాయణస్వామి, నరేష్, అంకె నాగరాజు, పిట్టు సూర్య చంద్ర రెడ్డి, పూల నారాయణ స్వామి,, ఆదెప్ప, బాలకృష్ణ రెడ్డి, బయపు రెడ్డి, రంగా, లక్ష్మీనారాయణ, నాగరాజు, నిమ్మల భాస్కర్, గంగ రాజు, రవి, భాస్కర్ రెడ్డి, రాంమోహన్ రెడ్డి, నాగేశ్వర రెడ్డి, అంజి, రఘునందన , సత్తి మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.